# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక    నిజం మా నైజం


పంచాంగం - 16 మార్చి 2026 - సోమవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
ఫాల్గుణ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:27
సూర్యాస్తమయం - సా. 6:22
తిథి - ద్వాదశి ఉ. 9:38 వరకు
తరువాత త్రయోదశి
సంస్కృత వారం - ఇందు వాసరః
నక్షత్రం - ధనిష్ఠ ఉ. 6:140 వరకు
తరువాత శతభిష
యోగం - శివ ఉ. 9:27 వరకు
కరణం - తైతుల ఉ. 9:38 వరకు, తైతుల ఉ. 9:38 వరకు
వర్జ్యం - ఉ. 10:00 నుండి ఉ. 11:38 వరకు
దుర్ముహూర్తం - మ. 12:48 నుండి మ. 1:36 వరకు, మ. 3:11 నుండి మ. 3:59 వరకు
రాహుకాలం - ఉ. 7:56 నుండి ఉ. 9:26 వరకు
యమగండం - ఉ. 10:55 నుండి మ. 12:24 వరకు
గుళికాకాలం - మ. 1:54 నుండి మ. 3:23 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:51 నుండి తె. 5:39 వరకు
అమృత ఘడియలు - రా. 7:46 నుండి రా. 9:23 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:01 నుండి మ. 12:48 వరకు


సంపుటి: 3    సంచిక: 163    www.todaytelangananews.com    తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సోమవారం, మార్చి 16 2026    పేజీలు: 8    వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

● కొన్ని సభ్యదేశాలు భాగస్వాములుగా ఉండడమే కారణం : విదేశాంగ శాఖ




**న్యూఢిల్లీ , మార్చి 15:** ఇరాన్ యుద్ధంపై బ్రిక్స్ ఏకాభిప్రాయం సాధించలేక పోయింది. సంయుక్త ప్రకటనను విడుదల చేయడంలో విఫలమైంది. కొన్ని సభ్యదేశాలు మిగతా2లో...

## టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ



**హైదరాబాద్, మార్చి 15:** టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఇవాళ గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా పాల్గొన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకురాలు మిగతా2లో...

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

● అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం : ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 15:** సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ మిగతా2లో...



2లో

# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

- ఆరుగురికి పాజిటివ్.. డ్రగ్స్ పార్టీ జరుగుతుండడంతో పకడ్బందిగా ఈగల్ టీం సోదాలు కాల్పులు, మాదక ద్రవ్యాల సరఫరాపై దర్యాప్తు జరుగుతోంది ఈగిల్ అధికారులు ఎంపి మహేష్‌పై సిఎం చంద్రబాబు ఆగ్రహం

## అన్నమయ్య జిల్లాలో దారుణం



**అన్నమయ్య జిల్లా/పుంగనూరు, మార్చి 15:** నిన్నటి వరకు ఆ ఇంట్లో నవ్వులు వినిపించాయి.. పిల్లల ఆటలు కనిపించాయి. కానీ, ఆదివారం ఉదయం ఆ తలుపులు తెరుచుకున్నప్పుడు కనిపించిన దృశ్యం మాత్రం గ్రామాన్ని కన్నీళ్లలో ముంచెత్తింది. ఒక చిన్న మిగతా2లో...

# మోగిన ఎన్నికల నగారా

- నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు
- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక



**న్యూఢిల్లీ , మార్చి 15:** దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది. అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో మిగతా2లో...

## ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !




**హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ సర్కార్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దిగొచ్చిన రాష్ట్రప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మిగతా2లో...



## నేటి నుంచి అసెంబ్లీ

● ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ ● 20న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్, మార్చి 15:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. మిగతా2లో...

## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

- మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




2లో



## మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

పూర్తి డీపీఆర్‌ను విడుదల చేయని ప్రభుత్వం

జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, మార్చి 15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారం తెలంగాణలో చిన్న మోదీలా ఉందని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన పేరుతో దాని పరివాహక ప్రాంతాల్లోని భూములను ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని కవిత ఆరోపించారు. ఇప్పటి వరకు మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డీపీఆర్‌ను ప్రభుత్వం విడుదల చేయలేదని, పూర్తి వివరాలు ఇవ్వకపోవడం వెనుక మోసం ఉందని విమర్శించారు. మూసీ ప్రాజెక్టు మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

# మొయినాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**హైదరాబాద్, మార్చి 15:** మొయి నాబాద్ ఫాం హౌస్‌లోని డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం ఈగిల్ అధికారులు బృందం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫాం హౌస్‌లో మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలతో పాటు పెద్ద మొత్తంలో మద్యంతో పార్టీని జరుపుకుంటున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో పోలీసు బృందం ఫామ్‌హౌస్ ఆవరణను చుట్టుముట్టామని, ఒక మహిళతో సహా 11 మంది వ్యక్తులు మద్యం, మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాలను సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. పోలీసులు లోపలికి వెళుతున్న క్రమంలో తుపాకీ కాల్పులు జరిగాయన, పోలీస్‌లు కాల్పులు ఆపాలని హెచ్చరించడంతో కాల్పులు ఆగిపోయాయని తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఒక వ్యక్తి చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉండటం కనిపించిందని, వెంటనే ఆయుధంతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, మరొక వ్యక్తి చేతిలో ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు పట్టుకుని ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ప్రాథమిక దర్యాప్తులో తుపాకి పట్టుకున్న వ్యక్తి నమిత్ శర్మ, ఖాళీ కార్ట్రిడ్జ్ కేసులు పట్టుకున్న సిల్వేరి శరత్ కుమార్‌గా గుర్తించినట్లు వెల్లడించారు. వారి నుండి పాయింట్ 32 క్యాలిబర్ రివాల్వర్ (జర్మనీలో తయారు చేయబడింది) తో పాటు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ పరీక్ష నిమిత్తం తుపాకీ కాల్పుల అవశేషాల నమూనాలను కూడా సేకరించినట్లు చెప్పారు. సోదాల సమయంలో, నిందితుడు సిల్వరి శరత్ కుమార్ నుండి 0.26 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మాదకద్రవ్యాన్ని కౌశిక్ రవి ద్వారా సేకరించినట్లు అతను అంగీకరించినట్లు చెప్పారు. నిందితుల్లో 11 మంది వ్యక్తులకు మాదకద్రవ్యాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఫామ్‌హౌస్ నుంచి భారీ మొత్తంలో మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు. **ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు. **ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది. **కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్** గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం) గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం) నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం) నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం) నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం) పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం) ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# కేరళ ఎన్నికలకు సీపీఐ(ఎం) సిద్ధం

## 56మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు



**తిరువనంతపురం మార్చి 15:** కేరళలో అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్)కు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు తొలి జాబితాను ఆదివారం విడుదల చేసింది. తాను పోటీ చేస్తున్న 81 స్థానాల్లో (ఆరుగురు స్వతంత్రులు సహా), సీపీఐ(ఎం) 56 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను నిలబెట్టింది. ఈ నిర్ణయం వారిపై పార్టీ విశ్వాసాన్ని, తన శాసనసభ్యులపై ప్రజల్లో అభిమానం ఉందనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుందని సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. 2021లో 10 మంది మహిళా అభ్యర్థులకు అవకాశం కల్పించగా, ఈ ఎన్నికల్లో 12 మందికి అవకాశం కల్పించింది. **ధర్మదం నుంచే విజయన్ పోటీ** ముఖ్యమంత్రి పినరయి విజయన్ కన్నూర్ జిల్లాలోని ధర్మదం స్థానం నుంచి పోటీ చేస్తారు. సీఎంతో పాటు, ఎల్‌డిఎఫ్‌కు చెందిన తొమ్మిది మంది మంత్రులు బరిలో దిగారు. జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలతోపాటు సీనియర్ నాయకులు, కొందరు కొత్త వారు ఉన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్, ఇతర సీనియర్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎర్నాకులం, పాలక్కడ్ సహా ఆరు నియోజకవర్గాలకు అభ్యర్థులను తరువాత ప్రకటిస్తారు. **బరిలో సీనియర్ నాయకులు, సిట్టింగ్ మంత్రులు** సిహెచ్ కున్హంబు, కెకె శైలజ, సి రవీంద్రనాథ్ వంటి సీనియర్ నాయకులు బరిలో ఉన్నారు. వి శివన్‌కుట్టి, వీణా జార్జ్, టిఎన్ వాసవన్ వంటి పలువురు సిట్టింగ్ మంత్రులు పోటీ చేస్తున్నారు. గతసారి మట్టన్నూర్ నుంచి రికార్డు స్థాయిలో 65,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన కెకె శైలజ ఇప్పుడు పెరవూర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. మాజీ మంత్రి ఎంఎం మణి, స్పీకర్ ఎఎన్ షంసీర్ జాబితాలో లేరు. కెకె జయచంద్రన్ మణి స్థానం నుంచి పోటీ చేస్తుండగా, షంసీర్ స్థానంలో తలస్సేరిలో కారాయి రాజన్ పోటీ చేస్తున్నారు. తాలిపరంబా స్థానంలో మహిళా అసోసియేషన్ నాయకురాలు పి కె శ్యామల తన భర్త, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ స్థానంలో పోటీ చేస్తున్నారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న కొల్లం ఎమ్మెల్యే, నటుడు ఎం ముకేశ్ స్థానంలో ఎస్ జయమోహన్ బరిలో దిగుతున్నారు. **త్రిముఖ పోటీ స్థానాల్లో సిట్టింగ్‌లు** ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీఏ మధ్య త్రిముఖ పోటీ జరగనున్న నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) తన సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దింపింది. వట్టియూర్కావులో సీపీఐ(ఎం) అభ్యర్థిగా వికె ప్రశాంత్, నేమోమ్ నుంచి వి శివన్‌కుట్టి పోటీ చేస్తారు. మట్టన్నూర్‌లో, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వికె సనోజ్ బరిలోకి దిగనున్నారు. సీపీఐ(ఎం) మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థులు, సీనియర్ నాయకులు ఈ జాబితాలో ఉన్నారు. కెటి జలీల్, ప్రస్తుత క్రీడలు, వక్ఫ్ మంత్రి వి అబ్దుల్ రహిమాన్, కొల్లంలో సుజిత్ విజయన్ తదితరులు పోటీ చేస్తున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రంలోని 140 సీట్లలో 99 స్థానాలను ఎల్‌డీఎఫ్ గెలుచుకుని తిరిగి అధికారంలోకి వచ్చింది. ఈ కూటమి 2016 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన దానికంటే ఎనిమిది సీట్లు ఎక్కువగా గెలుచుకోవడమే కాకుండా, దాని ఓట్ల వాటాను 43.5 శాతం నుంచి 45.43 శాతానికి పెంచుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) 41 సీట్లు గెలుచుకుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.

# వచ్చే ఐదురోజులు మోస్తరు వర్షాలు..

## ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, మార్చి 15:** ఉత్తరప్రదేశ్ నుంచి దక్షిణ ఒడిశా వరకు కొనసాగిన ద్రోణి బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదివారం ప్రకటనలో తెలిపిం ది. దీంతో రాష్ట్రంలో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావశం ఉన్నదని వెల్లడించింది. ఆదివారం పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు తెలిపింది. సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, నిజామాబాద్, సిద్దిపేట, యాదా ద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, రా జన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసినట్టు పేర్కొన్నది.



# బ్రిక్స్‌లో యుద్ధంపై కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధంలో భాగస్వాములైనందునే బ్రిక్స్ ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోయిందని విదేశాంగశాఖ తెలిపింది. అయినప్పటికీ సభ్య దేశాలతో సంప్రదింపులు జరుపుతామని చెప్పింది. 'కొన్ని సభ్య దేశాలు పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిలో భాగస్వాములుగా ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఘర్షణపై అవి ఒక ఉమ్మడి వైఖరిని తీసుకోలేకపోతున్నాయి. బ్రిక్స్‌కు అధ్యక్షత వహిస్తున్న దేశంగా షెర్పా ఛానల్ ద్వారా సభ్య దేశాలతో భారత్ చర్చలు జరుపుతోంది' అని విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శనివారం విలేకరులకు తెలియజేశారు. యుద్ధంతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలు బ్రిక్స్‌లో అదనపు సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ నెల 12న బ్రిక్స్ షెర్పా సమావేశం వర్చువల్‌గా జరిగినప్పటికీ వేర్వేరు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్న కారణంగా సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న బ్రిక్స్ ప్రస్తుత ఘర్షణపై సంయుక్త ప్రకటనను విడుదల చేయలేకపోయింది.

# టీపీసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ వెస్ట్ నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.

# అన్నమయ్య జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)


అజాగ్రత్త పచ్చని కుటుంబాన్ని క్షణాల్లో మృత్యువు ఒడిలోకి నెట్టేసింది. అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజు వీధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. త్యాగరాజు వీధికి చెందిన మురళి తన ద్విచక్ర వాహనానికి ఇటీవల ఇంజిన్ బోర్ చేయించాడు. బండి సెట్ కావాలంటే రాత్రంతా స్టార్ట్‌లో ఉంచాలని మెకానిక్ చెప్పడంతో ఇంట్లోనే స్టార్ట్ చేసి ఉంచాడు. కుటుంబ సభ్యులతో కలిసి తలుపులు మూసుకుని నిద్రపోయాడు. ఆ చిన్న నిర్ణయం ఆ కుటుంబానికి తిరిగిరాని దుఃఖాన్ని మిగిల్చింది. రాత్రంతా బండి నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ విషవాయువు వారి ప్రాణాలను బలితీసుకుంది.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు. **నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి** అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం




**హైదరాబాద్, మార్చి 15:** డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం. అలాంటి వారిని రాజకీయాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తాననీ ఆయన హెచ్చరించారు.

# ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు.. !

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులతో చర్చించినట్టు సమాచారం. తొలి విడతగా మొత్తం 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్లు బదిలీ చేయనున్నారు. రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ క్రమంలో మొత్తం మూడు విడతల్లో కలిపి రైతుల ఖాతాల్లోకి చేరనున్న సుమారు రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమకానున్నాయి.

# మూసీ ప్రక్షాళన పెద్ద మోసం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజెంటేషన్‌కు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, మంత్రులను పిలిచారని, అయితే మూసీ కారణంగా ఇళ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న వారిని మాత్రం ఎందుకు పిలవలేదని ఆమె ప్రశ్నించారు. 2017లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును తిరస్కరించిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అనుమతులు ఇచ్చిందని అన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ గుట్టురట్టు 11 మంది అరెస్ట్

**రంగారెడ్డి జిల్లా, మార్చి15 :** రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్‌లో జరిగిన ఫామ్ హౌస్ పార్టీపై పోలీసులు నిర్వహించిన సోదాలు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. డ్రగ్స్ వినియోగం, విదేశీ మద్యం, అలాగే పోలీసులపై కాల్పులు జరిగాయని ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మొత్తం 11 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం బయటపడటంతో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడి. మొయినాబాద్ ప్రాంతంలోని పంజుగుల రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో లగ్జరీ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి వెళ్లిన సమయంలో ఫామ్ హౌస్‌లో భారీ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి మద్యం సేవిస్తున్నట్లు అధికారులు దర్యాప్తులో తేలింది. పార్టీలో పాల్గొన్న వారిలో మొత్తం 10 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహించగా డ్రగ్స్, విదేశీ మద్యం వినియోగించినట్లు ఆధారాలు లభించాయి. పోలీసులపై కాల్పుల ఆరోపణ. ఈ ఘటనలో మరో సంచలన అంశం బయటపడింది. పోలీసులు ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సమయంలో కాల్పులు జరిగాయని సబ్‌ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. కాల్పుల ఘటన నేపథ్యంలో పోలీసులు ఫామ్ హౌస్‌ను పూర్తిగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా జర్మనీకి చెందిన 32వ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




అదేవిధంగా ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌లను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ అంశం కేసును మరింత తీవ్రంగా మార్చింది. డ్రగ్స్ స్వాధీనం. పార్టీలో పాల్గొన్న వ్యక్తుల నుంచి డ్రగ్స్ కూడా స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. ముఖ్యంగా డ్రైవర్ సిల్వరి శరత్ కుమార్ వద్ద నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కొకైన్ బరువు 0.26 గ్రాములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో బెంగళూరుకు చెందిన ఓ అడ్వకేట్ ఈ డ్రగ్స్ తీసుకువచ్చినట్లు సమాచారం. అతడే పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్. పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఫ్×=)లో పలువురు నిందితుల పేర్లను చేర్చారు. వీరందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. విదేశీ మద్యం స్వాధీనం. పార్టీలో భారీగా విదేశీ మద్యం వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 48 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల బాటిళ్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి వీటిని వినియోగించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు.. డ్రగ్స్ స్వాధీనం కావడం, డ్రగ్ పరీక్షల్లో పాజిటివ్ రావడం వంటి అంశాల కారణంగా పోలీసులు చీణూా (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ చట్టం కింద డ్రగ్స్ వినియోగం, నిల్వ, సరఫరా వంటి అంశాలకు కఠిన శిక్షలు విధించనున్నారు. డ్రగ్స్ సరఫరాపై ఆరా.. ఈ కేసులో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారు, మరెవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీ నిర్వహణ, ఆయుధం వినియోగం, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలన్నింటినీ పోలీసులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

## ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నడిగూడెం ట్రాఫిక్ నియమాల పట్ల వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో పోలీస్ శాఖ తరపున వాహనదారులకు, డ్రైవర్లకు, ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ చెప్తూ ఉన్న పరిస్థితులను ప్రమాదాలను అడ్డంకులను గమనించాలని సూచించారు ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని అన్నారు తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.. ప్రజలు రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవాలని కోరారు.

# వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలి..

## హమాలీ కార్మిక సంఘం డిమాండ్



**వరంగల్, మార్చి 15:** హమాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తెలంగాణ రాష్ట్రంలోని హమాలీలు.. 'హమాలీ మహా గర్జన' కార్యక్రమాన్ని నిర్వహించారు. హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో (ఆదివారం) నిర్వహించిన 'హమాలీ మహా గర్జన' కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, టీజీఎస్ అధ్యక్షుడు కోదండరామ్, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మంత్రి సీతక్క ఎదుటే కార్మిక సంఘం నేత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికులకు గుర్తింపు ఇచ్చే హమాలీ వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ కార్మికులకు చట్టబద్ధ ఉపాధి ఉండాలని, ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులు, గోదాములు, ఇతర వాణిజ్య ప్రాంతాల్లో పనిచేస్తున్న హమాలీలకు కనీస వేతనాలు నిర్ధారించడంతో పాటు వారి పని పరిస్థితులను మెరుగుపర్చే చర్యలు తీసుకోవాలని వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. హమాలీలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ వారి కష్టానికి తగిన గుర్తింపు లభించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కాల్పుల కలకలం - ఆరుగురికి పాజిటివ్

**మొయినాబాద్ :** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో రాత్రివేళ కాల్పుల ఘటన చేసు కుంది. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో కాల్పు ల ఘటన కలకలం సృష్టించింది. ఇక్కడ డ్రగ్స్ పార్టీ జరుగు తున్న ట్టు ఈగల్ టీంకు అందిన సమాచారం మేరకు ఫామ్‌హౌస్‌పై ఈగల్ టీం, ఎస్ఓటీ, లోకల్ పోలీస్‌లు దాడులు నిర్వ హించి ఆరుగురికి పాజిటివ్‌గా తేల్చారు. మాజీ శాసన సభ్యుడు పైలట్ రోహిత్‌రెడ్డి, ఏపీలోని ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌యాదవ్‌తో పాటు రితేశ్‌రెడ్డి, కౌశిక్, నమిత్, రవి, అర్జున్ రెడ్డిలకు పాజిటివ్ వచ్చిందని ఈగల్ ఎస్పీ గిరిధర్ తెలిపారు. (శనివారం) నిర్వహించిన ర్యాపిడ్ టెస్ట్‌లో ఎంపీ పుట్టామహేశ్‌కు నెగిటివ్, రక్త పరీక్షలో పాజిటివ్ వచ్చినట్లుగా ఎస్పీ పేర్కొన్నారు. మొయినా బాద్‌లో కాల్పులు కలకలం : హైదరాబాద్ నగర శివారు మొయి నాబాద్ అజీజ్‌నగర్ ప్రాంతంలో బీఎమ్ఆర్ ఫామ్ హౌజ్‌లో డ్రగ్ పట్టుబడింది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో మద్యంతో పాటు డ్రగ్ పార్టీ జరుగుతున్నట్లు రాత్రి 9 గంటలకు ఈగల్ టీంకు సమాచారం వచ్చింది. సమాచారాన్ని అందుకున్న ఈగల్ టీం, ఎస్ఓటీ, స్థానిక పోలీసులు ఫామ్‌హౌస్ పై రాత్రి 9:30కి రైడ్ చేశారు. ఈ రైడ్‌లో రాజకీయ, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన పదిమంది మద్యం, డ్రగ్, హుక్కా సేవిస్తూ పోలీసులకు దొరికారు. పదిమందిలో 9 మంది



పురుషులు కాగా ఒకరు మహిళ ఉన్నారు. పోలీసులను చూసి దిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నమిత్ మిశ్రా, రితేష్ రెడ్డికి చెందిన తుపాకీతో ఒక రౌండ్ కాల్పులు జరిపారు. దీంతో పోలీసులు అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. తరువాత అక్కడున్న పది మందికి డ్రగ్ కిట్ ద్వారా పరీక్ష చేయగా ఐదుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. మరింత నిర్ధారణ కోసం రక్త నమూనాలను తీసుకునేందుకు ఈ ఐదుగురిని ఆసుపత్రికి పంపించారు. ఫామ్‌హౌస్‌లో రాత్రి 9:30 నుంచి ఉదయం 2 గంటల వరకు తనిఖీలు చేసి మద్యం బాటిళ్లతో పాటు 2గ్రాముల వైట్ పౌడర్‌ను సీజ్ చేశారు. 'అజీజ్‌నగర్ ప్రాంతంలో బీఎమ్ఆర్ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, మద్యం పార్టీ జరుగుతున్నట్లుగా సమాచారం అందింది. దీంతో ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. పోలీసులు అక్కడకు చేరుకోగానే వారు ఒక రౌండ్ కాల్పులు జరిపారు. దిల్లీకి చెందిన స్థిరాస్తి వ్యాపారి నమీత మిశ్రా కాల్పులు జరిపాడు. కాగా తుపాకీ రితేష్? రెడ్డిది. ఈ పార్టీలో రాజకీయ, వ్యాపార, రియల్ రంగాలకు చెందిన 10 మంది ఉన్నారు" - యోగేశ్ గౌతమ్, చేవెళ్ల డీసీపీడ్రగ్‌టెస్ట్‌లో ఐదుగురికి పాజిటివ్ : ఫామ్‌హౌస్‌పై జరిపిన దాడిలో పదిమంది ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, ఢిల్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారి నమీత్ మిశ్రా, యం. రమేష్, శ్రవణ్ కుమార్, విజయ్ కృష్ణ, రితేష్ రెడ్డి, కాసిక్ రవి, అర్జున్ రెడ్డి, శర్వీ రెడ్డిలు ఉన్నారని చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పది మందిలో 9 మంది పురుషులు శర్వీరెడ్డి అనే మహిళ ఉన్నట్లు చెప్పారు. కాసిక్ రవితో కలిసి ఆమె పార్టీకి వచ్చిందన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్ష చేస్తే రోహిత్ రెడ్డి, నమీద్ మిశ్ర, రీతేష్ రెడ్డి, కాసిక్ రవి, అర్జున్ రెడ్డి అనే ఐదుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. మరింత నిర్ధారణ కోసం రక్తనమూనాలను ఆసుపత్రికి పంపించామన్నారు. 2 గ్రాముల వైట్ పౌడర్‌ను సీజ్ చేశామని.. పరీక్షించిన తరువాత అది డ్రగ్స్?నా కాదా తెలుస్తుందన్నారు. పాజిటివ్ వచ్చిన వాళ్లు వారం కింద సిమ్లా నుంచి వచ్చాం, గోవా నుంచి వచ్చాం అక్కడ సేవించినట్లు చెబుతున్నారన్నారు. రక్త నమూనాలను పరీక్ష కోసం ఎఫ్ఎస్ఎల్‌కు పంపిస్తామని రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు.

# మా కొద్దు.. ఈ ఇందిరమ్మ ఇళ్లు

**హనుమకొండ: తలదాచుకునేందుకు** గూడు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లు నీడనిస్తాయని ఆశప డ్డారు. కానీ వారి ఆశ నిరాశే అయింది. ఇండ్లు మంజూరైవారు ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో ఇళ్లు కట్టుకోవచ్చునని సంతోషపడ్డారు. తాముంటున్న గుడిసెలను తొ లగించి ఆ స్థలంలోనే ఇళ్లను మొద లుపెట్టారు. ఇక అప్పటి నుంచి వారికి చు క్కలు కనిపిస్తున్నాయి. అటు ఇల్లు పూర్తికాక.. ఇటు ఉన్న నీడ కూడా పోయి రెంటికి చెడిన రేవడి చందంగా మారింది. వీరి పరిస్థితిని చూసిన మిగతా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని మొదలు పెట్టడానికి జంకు తున్నారు. మరికొంత మంది తమకు మంజూరైన ఇళ్లు తమ వల్లకాదని రద్దు చేసుకుంటున్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ బిల్లుల చెల్లింపులో తీవ్రజాప్యం జరుగుతోంది. లబ్ధిదారులు మొదట తమ సొంత డబ్బుతో ఇంటి నిర్మాణం చేపట్టిన తర్వాత దశల వారిగా బిల్లులను చెల్లిస్తారు. అయితే పునాదులు పూర్తయిన ఇళ్లకే సకా లంలో మొదటి విడత బిల్లు రావడం లేదు. అది వస్తే తప్పా లబ్ధిదారులు నిర్మాణం విష యంలో ముందుకు వెళ్లలేని పరిస్థితి. బిల్లు కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నామని లబ్ధిదారులు వాపోతు న్నారు. సాంకేతిక సమ స్యలు, బ్యాంకు ఖాతా వివరాల్లో తప్పులు వల్ల తొలి విడత బిల్లే పెండింగ్‌లో పడుతున్నది. శ్లాబ్ పనులు పూర్తయినా ఇళ్లకు బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యత ఇవ్వాలన్న స్ప ష్టమైన ఆదేశా లున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరో పణలు వినవస్తున్నాయి. కొంత ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇంటి నిర్మాణాలు చేపట్టినా వారి ఖాతాల్లో అనుకున్న సమయంలో బిల్లుపడక పోవడంతో ఎందుకు ఇంటి నిర్మాణం చేపట్టామా అని తలలు పట్టుకుంటున్నారు. బిల్లుల చెల్లింపు జాప్యంతో నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోయి ఇళ్ల నిర్మాణంలో ఆశించినంత పురోగతి



కనిపించడం లేదు. రద్దు చేసుకుంటున్న లబ్ధిదారులుబిల్లులు సకాలంలో రావడం లేదని, పైగా ప్రభుత్వం ఇచ్చే రుణసాయం ఏ మూలకు సరిపోదని తెలిసి కొందరు లబ్ధిదారు లు ముందుగానే జాగ్రత్త పడుతున్నారు. ఇళ్ల నిర్మాణాన్ని మొదలు పెట్టకముందే తమకు వద్దని రద్దు చేసుకుంటున్నారు. ఈ మేరకు ఎంపీడీవోలకు లిఖితపూర్వకంగా రాసిస్తున్నారు. ప్రతీ మండలంలో 15 నుంచి 20 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులను రద్దు చేయించుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లను మొదలు పెట్టిన తర్వాత లబ్ధిదారులు పడుతున్న కష్టాలను చూసి తమకు జ్ఞానోదమైందని, అందుకే ముందుగా జాగ్రత్త పడుతున్నామని చెబుతున్నారు. పూర్తయినా కేటాయించరా జిల్లాలో డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణ పరిస్థితి కూడా అధ్వాన్నం గా ఉంది. ఏళ్లు గడుస్తున్నా చాలాచోట్ల ఇప్పటికీ పూర్తికాలేదు. పూర్తయిన చోట్ల లబ్ధిదారులకు కేటాయింపులు జరగడం లేదు. జిల్లాకు 4219 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయిం చింది. రూ.228.27 కోట్ల వ్యయంతో వీటిని చేపట్టాల్సి ఉంది. ఈ ఇళ్లలో ఇప్పటి వరకు 2480కి టెండర్లు ఖరారయ్యాయి. 2158 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. 109 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. 213 ఇళ్ల పనులు అసలే ప్రారంభం కాలేదు. 24 ఇళు పునాదుల వరకు, 7 ఇళ్లు స్తంభాల వరకు, 15 ఇళ్లు గోడల వరకు 63 ఇళ్లు ప్లాస్టరింగ్ వరకు వచ్చాయి. ఇప్పటి వరకు లబ్ధిదారులకు 1176 ఇళ్లను మాత్రమే కేటాయించారు. ఇంకా 1030 ఇళ్లు కేటాయించా ల్సి ఉంది. వర్ధన్నపేట నియోజకవర్గంలో 72, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 592ఇళ్లు, జిల్లా పరిధిలోకి వచ్చే హుజూరాబా ద్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాల్లో 10, పరకాల నియోజకవ ర్గంలో 482, భూపాలపల్లిలో 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పటివరకు లబ్ధిదారులకు కేటాయించారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో మరో 608 ఇళ్లు కేటాయించాల్సి ఉంది. వీటిలో 467 మంది లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. 141 మంది లబ్ధిదారుల జాబితా తయారవుతోంది. పూర్తయినవి 260 ఇళ్లే.. హనుమకొండ జిల్లాకు ఇందిరమ్మ మొదటి, రెండో దశ కింద 9,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో ఇప్పటి వరకు కలెక్టర్ 7,800 ఇళ్లకు ఆమోదం తెలిపారు. ఇంకా 2,060కు ఆమోదం లభించాల్సి ఉంది. ఆమోదం పొందిన ఇళ్లలో ఇప్పటి వరకు 6287కి గృహనిర్మాణ శాఖ మార్కింగ్ ఇచ్చింది. లబ్ధిదారు లు కాళ్లరిగేలా తిరిగిన తర్వాత గానీ ఈ మాత్రం మార్కింగ్ జరిగింది. ఇంకా 1,513ఇళ్లకు మార్కింగ్ ఇవ్వాల్సి ఉంది. వీటికెప్పుడు మార్కింగ్ జరుగుతుందో తెలియదు. మార్కింగ్ తర్వాత 885 ఇళ్ల పనులు బేస్‌మెంట్ లెవల్ కన్నా కింది స్థాయికి రాగా బేస్‌మెంట్ లెవల్‌కు 1,385, గోడల వరకు 685 ఇళ్లు, స్లాబుల వరకు 3,099 ఇళ్లు వచ్చాయి. మొత్తంగా పూర్తయినవి కేవలం 260 ఇళ్లు మాత్రమే. మంజూరైన మొత్తం 9860 ఇళ్లలో వాస్తవంగా పనులు మొదలైంది 5402 (69.20 శాతం) ఇళ్లే..

# 'ఇలాగే కొనసాగితే అంతే సంగతి'! - గ్యాస్ కొరతతో ప్రశ్నార్థకమవుతున్నహోటళ్ల నిర్వహణ

**హైదరాబాద్** పశ్చిమాసియా యుద్ధ ప్రభావం హోటళ్లపై మరింత పెరుగుతోంది. కమర్షి యల్ గ్యాస్ కొరతతో హోటల్స్ నడపడం ప్రశ్నార్థకంగా మారింది. గ్యాస్ షార్టేజ్ వల్ల చిన్న చిన్న హోటళ్లు మూతబడే పరిస్థితికి వచ్చాయి. మన దేశానికి ఎల్‌పీజీ దిగుమ తులు తగ్గిపోవడంతో హోటల్స్ యజమా నులు అయోమయంలో పడ్డారు. బ్లాక్ మార్కెట్లో రూ. 1,300 పెట్టి డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల బుకింగ్స్ ఒక్కసారిగా పెరిగిపోవ



డంతో సర్వర్లు మొరాయించాయి. ఈ క్రమంలో గృహవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను పలు హోటళ్లు, వాణిజ్య సంస్థలు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారు. దీంతో అధికారులు తనిఖీలు చేపట్టి ఒక్క నల్గొండ జిల్లాలోనే 500పైగా డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. పెరిగుతున్న ధరలతో ఆందోళన : హోటల్ పరిశ్రమకు ఎల్?పీజీ ప్రాణవాయువు లాంటింది. ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ నిలిపివేయడంతో తమ వ్యాపారానికి పెద్ద దెబ్బ తగిలిందని నిర్వాహకులు వాపోతున్నారు. పొట్టకూటి కోసం రోడ్డు పక్కన చిన్న చిన్న టిఫిన్ బండ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి గ్యాస్ కొరతతో దారుణంగా మారింది. వాణిజ్య సిలిండర్ల ధర రూ. 3 వేలు దాటుతుందేమేనని చిన్నపాటి టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు భయాందోళన చెందుతున్నారు. "యుద్ధం వల్ల గ్యాస్ కొరత తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. మా దగ్గర రెండు రోజులకు సరిపడా గ్యాస్ నిల్వలున్నాయి. డీలర్లు మరో రెండు రోజుల పాటు అవసరమయ్యే గ్యా?ను అందిస్తామని చెబుతున్నారు. ఆ తర్వాత గ్యాస్ లభించకపోతే హోటల్ నిర్వహించలేని పరిస్థితి వస్తుంది" - హోటల్ నిర్వాహకుడు, నల్గొండప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : యుద్ధం వల్ల సామాన్య ప్రజల జీవనం ఛిద్రమవుతోందని ప్రజలు వాపోతున్నారు. కమర్షియల్ సిలిండర్లతో పాటు పెట్రోల్, డీజిల్ కూడా ఎప్పుడు అవుట్? ఆఫ్ స్టాక్ చెబుతారేమోనంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిత్యవసరాల ధరలూ పెరిగే అవకాశముందని దిగులు చెందుతున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి డొమెస్టిక్‌తో పాటు, కమర్షియల్ సిలిండర్లను కూడా ఇదివరకు ఉన్న వాటిలో సగమైనా సరఫరా చేస్తే బాగుంటుందని హోటల్ యజమానులు కోరుతున్నారు. సాధ్యమైనంత త్వరగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంటున్నారు.

# గుడిపల్లి రిజర్వాయర్‌ను నింపి పంటలకు సాగు నీరు అందించాలి

**నాగర్ కర్నూల్ :** జిల్లాలోని గుడిపల్లి ( ) రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపి రైతుల పంటలకు సాగు నీరు( అందించాలని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. గుడిపల్లి రిజర్వాయర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులతో కలిసి ఆదివారం సందర్శించారు. రిజర్వాయర్ నీటిని నమ్ముకొని సాగుచేసిన పంటలకు సకాలంలో నీరు అందించక పోవడంపై అధికారులు, ప్రభుత్వంపై తీరుపై మండిపడ్డారు. పంటలు చేతికి వచ్చే సమయంలో ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాల్సింది పోయి పట్టించుకోకపోవడం నిర్లక్ష్యాన్ని చాటుతుందని విమర్శించారు. ఇప్పటికీ కేవలం మూడు మోటర్లు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగతా రెండు మోటార్లు కూడా పనిచేసేలా చర్యలు తీసుకొని, కాలువ వెడల్పు పనులు చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, రాజకీయ నాయకుల కక్కుర్తి వల్ల నేడు ప్రాజెక్టు భ్రష్టు పట్టిందని విమర్శించారు. రైతులకు



సాగునీళ్లు అందక పోయినా మంత్రులు గాని, ఎమ్మెల్యేలు గాని, ఎంపీ గాని పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సాగునీటి మంత్రి ఎప్పుడు వచ్చినా చుట్టపు చూపుగా చూసి వెళ్లడమే కానీ ఏ మాత్రం ప్రాజెక్టుల గురించి పట్టింపు లేదన్నారు. గుడిపల్లి కట్ట పొడవున ముళ్ళపొదలు ఏపుగా పెరగడంపై మెయింటెనెన్స్ లేదంటూ అగ్రహించారు. కట్ట పొడవున పెరిగిన చెట్లను తొలగించాలని, లేదంటే వాటి వల్ల కట్టకు ప్రమాదం పొంచి ఉందన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన వార్డు సభ్యులు..

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**రెబ్బెన :** మండలంలోని గోలేటి గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు (బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గోలేటి గ్రామ సర్పంచ్ ఆజ్మీర బాబూరావు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు జుమ్మిడి అరుణ్, మిడిగొండ లక్ష్మి లింగమూర్తి ఆదివారం ఎమ్మెల్యే కోవలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎ స్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ అహ్మద్, బీఆర్ఎస్ రెబ్బెన మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, గుండి సర్పంచ్ జబరి రవీందర్, రాజంపేట ఉపసర్పంచ్ మామిడి లక్ష్మి, మాజీ సర్పంచ్ తోట లక్ష్మణ్, నాయకులు నిసార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# శబరిమల అయ్యప్ప దర్శనం ప్రారంభం- వార్షిక ఉత్సవాలు ఎప్పటి నుంచో తెలుసా




**కేరళ:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం తలుపులు మీన మాస పూజల కోసం తెరుచుకున్నాయి. మార్చి 14(శనివారం) సాయంత్రం 5 గంటలకు ఆలయ ప్రధాన అర్చకుడు ఈడీ ప్రసాద్ గర్భగుడిని తెరిచి దీపాన్ని వెలిగించారు. అనంతరం పవిత్రమైన 18 మెట్ల దిగువనున్న ఆజి వద్ద అగ్నిని వెలిగించారు. ఇక మొదటి రోజు అనగా ఆదివారం ఉదయం 5 గంటల నుంచి భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చారు. కలభాభిషేకం, పడి పూజలు ప్రారంభమయ్యాయి.మార్చి 15 నుంచి భక్తులకు దర్శనంమార్చి 15 (ఆదివారం) ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా కలభాషికేకం, పడిపూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మీనం నెల^ూజలు పూర్తయ్యాక మార్చి 19 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.మార్చి 23 నుంచి వార్షిక ఉత్సవాలుమార్చి 22 సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని మళ్లీ తెరిచి శబరిమల వార్షిక ఉత్సవాల ఏర్పాట్లు ప్రారంభిస్తారు. మార్చి 23న జరిగే కొడియేట్టు (ధ్వజారోహణం)తో ఉత్సవాలు అధికారికంగా ప్రాంభమవుతాయి. మార్చి 31న రాత్రి సారంకుథి వద్ద సంప్రదాయ పల్లివెట్ట కార్యక్రమం జరుగుతుంది. ఏప్రిల్ 1న పంబా నది వద్ద జరిగే ఆరట్టు మహోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆరట్టు అనంతరం పంబా గణపతి ఆలయంలో స్వామి విగ్రహం ముందు భక్తులు నేరుగా నైవేద్యాలు సమర్పించే అరుదైన అవకాశం లభిస్తుంది. ఆ రోజు ఉదయం 9 గంటలకు సన్నిధానం నుంచి ఊరేగింపు బయలుదేరి, తిరిగి వచ్చాక రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు.ప్రతిరోజు ప్రత్యేక పూజలుమార్చి 23 నుంచి ఆలయంలో ప్రతిరోజూ శ్రీభూతబలి, ఉత్సవబలి వంటి ముఖ్యమైన పూజలు నిర్వహిస్తారు. భక్తులు నెయ్యాభిషేకం, అష్టాభిషేకం, పుష్పాభిషేకం, కలభాభిషేకం వంటి సేవల్లో పాల్గొనవచ్చు. సాయంత్రం దీపారాధన, అథాజపూజ తర్వాత దేవుడిని సాంప్రదాయ వాద్యాలతో శ్రీబలిఊరేగింపుగా తీసుకెళ్తారు.భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లుతమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉందని దేవస్థానం బోర్డు అంచనా వేస్తుంది. భక్తుల కోసం పంబా, సన్నిధానం ప్రాంతాల్లో తాగునీరు, అన్నదానం కేంద్రాలు ఏర్పాటు చేశారు. వైద్య సహాయం కోసం డిస్పెన్సరీలు, కార్డియాలజీ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయి. ఆయుర్వేద, హోమియోపతి వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. పర్వత మార్గంలో భక్తులకు అవసరమైన అత్యవసర సహాయం కోసం ఆక్సిజన్ పార్లర్లు కూడా ఏర్పాటు చేశారు.రవాణా, భద్రతా ఏర్పాట్లుభక్తుల భద్రత కోసం పంబా, సన్నిధానం, నీలక్కల్ ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. అటవీ శాఖ ఏనుగు దళం, అగ్నిమాపక సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నారు. అలాగే ప్రయాణ ఇబ్బందులను పరిష్కరించడానికి కేఎస్ఆర్టీసీ నీలక్కల్-పంబా మార్గంలో అదనపు సర్వీసులు నడుపుతోంది. రాష్ట్రంలోని ప్రధాన డిపోల నుంచి పంబాకు ప్రత్యేక బస్సులు కూడా ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణపై సూచనలభక్తులు ఇరుముడికెట్టులో ప్లాస్టిక్ ఉపయోగించకూడదని, పంబా నదిలో బట్టలు వదలకూడదని అధికారులు సూచించారు. పోలీసు, దేవస్వం బోర్డు సిబ్బంది సూచనలు పాటిస్తే భక్తులు సులభంగా దర్శనం చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అందుకోసం దేవస్థానం బోర్డు విస్తృత ఏర్పాట్లు చేసిందని, భక్తులు అధికారిక వర్చువల్ క్యూ వెబ్‌సైట్‌లో ద్వారా దర్శన టోకెన్ బుక్ చేసుకోవాలని తెలిపారు. వసతి కోసం గదులను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోలేని వారికి ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలను ఉపయోగించి నీలక్కల్‌లో స్పాట్ బుకింగ్‌లకు బోర్డు ఏర్పాట్లు చేసింది.

## ఎలక్షన్ నోటిఫికేషన్‌కు ముందు మమత కీలక ప్రకటన
## పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనం పెంపు



**బంగాల్ :** ఎన్నికల షెడ్యూల్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటన చేయడానికి కొన్నిగంటల ముందు సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన చేశారు. హిందూ పురోహితులు, ముస్లిం ముఅజ్జిన్‌ల నెలవారీ గౌరవ వేతనాన్ని మరో రూ.500 చొప్పున పెంచుతున్నట్లు ఆమె వెల్లడించారు. దీని ప్రకారం ఇకపై బంగాల్‌లోని పురోహితులు, ముఅజ్జిన్‌లకు ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.2వేల గౌరవ వేతనం లభించనుంది. ఈమేరకు వివరాలతో ఎక్స్ వేదికగా సీఎం మమతా బెనర్జీ ట్వీట్ చేశారు. పురోహితులు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచే ఆదేశాన్ని ఇచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని ఆమె వెల్లడించారు.ఈ సమాజపు ఆధ్యాత్మిక, సామాజిక జీవితాల కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు ఎన్నో సేవలు అందిస్తున్నారని మమత కొనియాడారు. గౌరవ వేతనం కోసం పురోహితులు, ముఅజ్జిన్‌లు కొత్తగా సమర్పించిన అన్ని దరఖాస్తులనూ ఆమోదించామన్నారు. మత సామరస్యం, సంప్రదాయ వ్యవస్థలకు మద్దతు అనేవి తమ ప్రభుత్వానికి అత్యంత కీలకమైన అంశాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతీ సామాజిక వర్గం, సంప్రదాయం వర్ధిల్లే అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సుసంపన్నమైన మన ఆధ్యాత్మిక వారసత్వానికి సంరక్షణకర్తలుగా వ్యవహరిస్తున్న పురోహితులు, ముఅజ్జిన్‌లు గౌరవ వేతనాలకు అర్హులని సీఎం మమత చెప్పారు.ఈనెల నుంచే ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ బకాయిలు"మాది మా – మాటీ – మనుష్ ప్రభుత్వం. మేం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. ప్రభుత్వ విద్యాసంస్థల లక్షలాది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లోని ఎయిడెడ్ విద్యా సంస్థల ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన వాగ్దానాలను కూడా నిలబెట్టుకున్నాం. వాళ్లంతా ఆర్ఓపీఏ 2009 కరవు భత్యం (డీఏ) బకాయిలూ 2026 మార్చి నెల నుంచి అందుకుంటారు. రాష్ట్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లోని మార్గదర్శకాల ప్రకారం ఉద్యోగులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలు అందుతాయి" అని సీఎం మమత వెల్లడించారు.

## ఆ రెండు దేశాల నౌకలనే హోర్ముజ్ గుండా వెళ్లనివ్వం: ఇరాన్ విదేశాంగ మంత్రి



**ఇరాన్ :** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలకు చెందిన నౌకలనే హోర్ముజ్ జలసంధి గుండా అనుమతించడం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. ఇతర దేశాల నౌకలు స్వేచ్ఛగా హోర్ముజ్ గుండా ప్రయాణించవచ్చని తెలిపారు. అయితే భద్రతా కారణాల రీత్యా అనేక దేశాలు తమ నౌకలను హోర్ముజ్ గుండా పంపడం లేదని, దానికి, ఇరాన్‌కు ఎటువంటి సంబంధమూ లేదని అన్నారు.ప్రస్తుతం హోర్ముజ్ గుండా పలు దేశాల నౌకలు, చమురు ట్యాంకర్లు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ఇరాన్ సృష్టిస్తునహోర్ముజ్ ప్రాంతానికి తమ యుద్ధ నౌకలను పంపించబోతున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ఇరాన్ విదేశాంగ మంత్రి ఈ కామెంట్స్ చేశారు . తమ శత్రుదేశాలైన అమెరికా, ఇజ్రాయెల్ నౌకలను మాత్రమే అడ్డుకుంటున్నామని, ఇతర దేశాల నౌకలకు తాము ఇబ్బందులు కలిగించడం లేదని స్పష్టం చేశారు.ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవలి దాడుల్లో గాయపడ్డారని వస్తున్న వార్తలపై కూడా అబ్బాస్ స్పందించారు. మొజ్తాబా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని, రాజ్యాంగం ప్రకారం తన విధులను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. తమ దేశం పటిష్ట స్థితిలో ఉందని, ఏ ఒక్కరి పైనా ఆధారపడి లేదని అబ్బాస్ చెప్పారు. ఒకవేళ కీలక వ్యక్తులకు ప్రాణనష్టం సంభవించినా వెనకడుగు వేయదని, అన్నింటినీ తట్టుకుని ఎదురు నిలబడగలదని చెప్పారు. ప్రస్తుతం పరిస్థితి అంతా తమ అదుపులోనే ఉందన్నారు.

# ఆ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు- షెడ్యూల్ విడుదల చేయనున్న ఈసీ




**కేరళ:** దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించనుంది. ఈ మేరకు సాయంత్రం 4 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. బంగాల్ , కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ గడువు మే, జూన్‌లో ముగియనుంది.ఎన్నికల సన్నాహాలపై సమీక్ష ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి, ఈ నెల 10న బంగాల్‌ను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఇతర ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో కూడా పర్యటించి సన్నాహాలను పరిశీలించారు. ఇప్పటికే పుదుచ్చేరితో పాటు మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల కమిషన్ ఇప్పటికే పూర్తి చేసింది. తుది ఓటర్ల జాబితాలను కూడా విడుదల చేసింది.బంగాల్‌లో టీఎంసీ vs బీజేపీబంగాల్ అసెంబ్లీ పదవీకాలం మే 7న ముగియనుంది. మొత్తం 294 స్థానాలు ఉన్నాయి. ఇక్కడ ప్రధాన పోటీ అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), బీజేపీ మధ్య ఉంది. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 2011 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈసారైనా బీజేపీ పగా వేయాలని వ్యూహాలను రచిస్తోంది.అసోం బీజేపీ కాంగ్రెస్ పోటీఅసోంలో అసెంబ్లీ గడవు మే20న ముగుస్తుంది. అక్కడ 126 స్థానాలు ఉన్నాయి. ఇక్కడ అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రత్యర్థిగా ఉంది.కేరళలో త్రిముఖపోరుకేరళ అసెంబ్లీ పదవీకాలం మే 23న ముగియనుంది. మొత్తం 140 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ ప్రధానంగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మధ్య పోటీ ఉంటుంది. అదే సమయంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. బీజేపీ దాదాపు 100 సీట్లలో పోటీ చేయాలని యోచిస్తోంది. దాని మిత్రపక్షాలు మిగిలిన 40 సీట్లలో పోటీ చేయాలని భావిస్తున్నాయి.తమిళనాడులో కూటముల కసరత్తు తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10న ముగియనుంది. మొత్తం 234 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేస్తూ కూటములలో సీట్ల పంపకం చర్చలను కొనసాగిస్తున్నాయి. ఇక్కడ కూడా త్రిముఖ పోరు ఉంటుంది. అధికార డీఎంకే, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తుండగా, బీజేపీ-అన్నాడీఎంకే కలిసి బరిలోకి దిగుతున్నాయి. నటుడు విజయ్ కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. పుదుచ్చేరిలో 30 స్థానాలకు పోటీ పుదుచ్చేరిలో అసెంబ్లీ మే15తో ముగుస్తుంది. 16వ అసెంబ్లీకి సంబంధించిన 30 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ డీఎంకే, సీపీఐతో కలిసి కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుని పోటీ చేస్తోంది. విపక్షంగా ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ, అన్నాడీఎకే కలిసి పోటీ చేస్తున్నాయి.కేంద్ర పరిశీలకుల నియామకం ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ప్రజాప్రతినిధుల చట్టం 1951 ప్రకారం ఎన్నికల కమిషన్ కేంద్ర పరిశీలకులను నియమించింది. వీరు స్థానిక స్థాయిలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సహకరిస్తారు. రిటర్నింగ్ ఆఫీసర్ (), జిల్లా ఎన్నికల అధికారి (), రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి () స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో జరిగే ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు ఆ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## జయ్‌కు డిప్యూటీ సీఎం పదవి టీవీకేకు 80 సీట్లు ఆఫర్ చేసిన బీజేపీ



**చెన్నై:** తమిళనాడులో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. కొత్తగా టీవీకే పార్టీ పెట్టిన స్టార్ హీరో విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ ప్రతిపాదించినట్లు తెలు స్తోంది. ఇరుపార్టీలకు సంబంధించిన విశ్వసనీయ వర్గాల సమా చారం ప్రకారం.. బీజేపీ, టీవీకే పార్టీల మధ్య పొత్తుల విష యంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చర్చలు తుది దశలో ఉన్నాయి.బీజేపీ, టీవీకే కలిస్తే ఎన్డీయే కూటమిగా తమి ళనాడులో పోటీ చేస్తారు. ప్రస్తుతం ఉన్న ప్రతిపాదనల ప్రకారం టీవీకేకు 80 సీట్లు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధమైంది. అలాగే విజయ్‌కు డిప్యూటీ సీఎం పదవిని కూడా ఇస్తామన్నారు. కానీ, విజయ్ మాత్రం ముఖ్యమంత్రి పీఠంపై గురి పెట్టారు. ఇదే ఈ చర్చల్లో కీలకంగా మారింది. మరోవైపు ఈ చర్చలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ తీసుకున్నారనే ప్రచారం జరిగింది. కానీ, ఈ అంశంలో పవన్ వైపు నుంచి ఎలాంటి స్పష్టతా లేదు. తమిళనాడులో విజయ్‌కు మంచి ఫ్యాన్ బేస్ ఉంది. మాస్ ఫాలోయింగ్ ఉన్న ఇలాంటి నటుడి మద్దతు దొరికితే తమకు కలిసొస్తుందని బీజేపీ భావిస్తోంది. రెండు శాతం ఓట్లు తమిళనాడు రాజకీయాల్ని మార్చగలవని బీజేపీ భావిస్తోంది. అందుకే విజయ్ తమతో తోడైతే ఆ రెండు శాతం ఓట్లు తమవైపు మళు ్లతాయని బీజేపీ అంచనా.అయితే, బీజేపీతో చేరితే తమ విశ్వసనీయత దెబ్బతింటుందని టీవీకేకు చెందిన కొందరు నేతలు భావిస్తున్నారు. విజయ్ సొంత ఇమేజ్‌ను కోరుకుంటున్నాడని, తమ పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉండాలని అక్కడి నేతలు అంటున్నారు. అయితే, టీవీకేతో పొత్తు అంశం త్వరలోనే తేలనుంది. ఇక తమిళనాడు సహా వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ నేడు విడుదల కానుంది.

## నెతన్యాహును వెంటాడి చంపుతాం



**ఇజ్రాయెల్ :** ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించక పోవడంతో రకరకాల వదంతులు బయ ్లుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరిం చింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది.ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## మీ యుద్ధ నౌకల్ని పంపండి.. హోర్ముజ్ జలసంధిని ఓపెన్ చేద్దాం



**అమెరికా:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఆ దేశం మూసేసిన సంగతి తెలిసిందే. దీంతో అనేక దేశాలకు ఈ జలసంధి నుంచి చమురు సహా పలు ఉత్పత్తుల రవాణా నిలి చిపోయింది. ఇండియా వంటి కొన్ని దేశాల నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హోర్ముజ్ జలసంధిని తెరిచే ందుకు, నౌకల రవాణా సజావుగా జరిగేందుకు ప్రపంచ దేశాలు తమ యుద్ధ నౌకల్ని పంపాలని ట్రంప్ కోరాడు.హోర్ముజ్ జల సంధి ప్రపంచవ్యాప్తంగా ఉన్న జల, సముద్ర రవాణాలో అత్యంత కీలకం. ఇక్కడి నుంచి అనేక దేశాలకు చమురు సహా ఆహారం, ఇతర ఉత్పత్తులు రవాణా అవుతుంటాయి. ఇది ఇరాన్ అధీనంలో ఉంటుంది. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో ఈ జలసంధిని ఇరాన్ మూసేసింది. నౌకల్ని కదలనీ యడం లేదు. అలాగే, ఇక్కడి నౌకలపై ఇరాన్, అమెరికా పరస్ప రం దాడులు చేసుకుంటున్నాయి. దీంతో ఈ మార్గంలో రవాణా నిలిచిపోవడంతో అనేక దేశాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొ టున్నాయి. గల్ఫ్ దేశాల నుంచి చమురు రవాణా జరగడం లేదు. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి రవాణా చేసే నౌకలకు అండగా తమ యుద్ధ నౌకలు వస్తాయని ట్రంప్ తెలిపాడు. అంతేకాదు.. ఈ జలసంధి మార్గంలో రవాణా సక్రమంగా జరిగేలా ప్రపంచ దేశాలు తమ యుద్ధ నౌకల్ని పంపాలని కూడా ట్రంప్ కోరాడు.ముఖ్యంగా అమెరికా మిత్ర దేశాలు యుద్ధ నౌకల్ని పంపాలని విజ్ఞప్తి చేశాడు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఖర్గ్ ద్వీపంపై సరదాగా మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ అన్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో ఐలాండ్ చాలా భాగం ధ్వంసమైందని చెప్పారు. కానీ సం దాగా తాము మరికొన్ని సార్లు దాన్ని లక్ష్య ంగా చేసుకుంటామని హెచ్చరించారు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ బలగాల య ్ధం మూడో వారానికి చేరుకుంది. ఖర్గ్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇప్పటికే అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో వాటిని పూర్తిగా ధ్వంసం చేసినట్లు ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి చమురు క్షేత్రాలను మాత్రం టచ్ చేయలేదని తెలిపారు. ఇక యుద్ధం ముగింపునకు సంబంధించి ఒప్పం దం కోసం ఇరాన్ ఇప్పుడు సిద్ధంగా ఉందన్నారు.మరోవైపు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంటున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. హోర్ముజ్ జలసంధి నుంచి ఇకపై వివిధ దేశాలకు చెందిన చమురు నౌకల్ని అనుమతించాలని నిర్ణయించింది. అయితే, ఆ నౌక చైనా కరెన్సీ అయిన యువాన్‌లో ట్రేడింగ్ చేయాలని సూచించింది. అలాగే, ఇజ్రాయెల్, అమెరికా నౌకల్ని అనుమతించేది లేదని తెలిపింది.

## నేపాల్‌లో ఘోర బస్సు ప్రమాదం.. ఏడుగురు భారతీయ యాత్రికులు మృతి

**నేపాల్ :** నేపాల్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. భారతీయ యాత్రికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి, పక్కనే ఉన్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు మరణించారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ఈ ఘటన నేపాల్‌లోని గండకి ప్రావిన్స్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మనకామన టెంపుల్‌లో దర్శనం అనంతరం 16 మందితో కూడిన మినీ ఎలక్ట్రిక్ బస్ తిరుగు ప్రయాణం ప్రారంభించింది.ఈ 16 మందిలో ఒక డ్రైవర్, ఒక అసిస్టెంట్, మిగతా 14 మంది భారతీయ యాత్రికులున్నారు. బస్సు కొంత దూరం వెళ్లిన తర్వాత గోర్ఖా జిల్లాలో అదుపు తప్పింది. వెంటనే 200 మీటర్లున్న లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మరణించగా, మరో ఏడుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని అన్బుఖైరేనిలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు గోర్ఖా జిల్లా ట్రాఫిక్ పోలీస్ ఆఫీస్ చీఫ్ సూరజ్ అర్యాల్ తెలిపారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

## డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన టీడీపీ ఎంపీ.. అనర్హత వేటు వేయాలని వైఎస్ షర్మిల డిమాండ్




**ఏలూరు:** టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీలో పట్టుబడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఒక ఎంపీ అయ్యి ఉండి డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం సిగ్గుచేటని విమర్శించారు. ఆ ఎంపీపై తక్షణమే అనర్హత వేటు వేయాలని, తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే, ఇక్కడ ఎంపీ కొకైన్‌తో విందు, చిందులు దారుణమన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా..? అని ప్రశ్నించారు. తన పార్టీ ఎంపీకి డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా.. ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారని నిలదీశారు.డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా..? అని షర్మిల మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన ఏలూరు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తన ఎంపీపై చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని షర్మిల సవాల్ చేశారు.

## నాయకుడు ఉద్భవిస్తున్నాడు నారా లోకేష్‌పై నాగబాబు ప్రశంసలు

రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు, ప్రశంసలు అనేవి సహజం. పక్క పార్టీ నేతలపై విమర్శలు గుప్పించే నేతలు, తమ పార్టీ నేతలపై ప్రశంసలు కురిపిస్తుంటారు. అలాగే భాగస్వామ్య పార్టీ నాయకులను కూడా కొనియాడుతుంటారు. ఈ క్రమంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మీద.. జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ప్రశంసలు కురిపించారు. తెలుగుదేశం పార్టీ నుంచి నాయకుడు ఉద్భవిస్తున్నాడంటూ నాగబాబు నారా లోకేష్ మీద ప్రశంసల జల్లు కురిపించారు. సోషల్ మీడియా వేదికగా నాగబాబు చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారని.. సీఎంగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకుంటారంటూ సోషల్ మీడియాలో ఇటీవలి కాలంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తే.. పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని తోట త్రిమూర్తులు వంటి కాపు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే నారా లోకేష్‌ను పొగుడుతూ నాగబాబు ట్వీట్ చేయడంపై నెటిజన్లు పలు కామెంట్లు పెడుతున్నారు. దీంతో నాగబాబు చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.నాగబాబు ట్వీట్‌లో ఏముందంటే.ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని తారకరామానగర్



మండల పరిషత్ స్కూలులో మధ్యాహ్న భోజనం బాగోలేదని విద్యార్థులు చెప్తున్న వీడియో.. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై స్పందించిన మంత్రి నారా లోకేష్.. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహార నాణ్యత తక్కువగా ఉందనే విషయం తనకు తెలిసిందని.. ఈ విషయంపై ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశామంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. కమిటీ నివేదిక ఆధారంగా మధ్యాహ్న భోజనం తయారుచేసే ఏజెన్సీని మార్చామని.. ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకంపై పర్యవేక్షణ మరింత పెంచుతామని.. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తెలుసుకుంటామన్నారు. దీంతో సమస్యలను వెంటనే గుర్తించవచ్చని నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పారు. మంత్రి నారా లోకేష్ ట్వీట్‌ను రీట్వీట్ చేసిన ఎమ్మెల్సీ నాగబాబు.. మధ్యాహ్న భోజనంలో పొరపాటు జరిగితే, అది పాఠశాల తప్పు అయినప్పటికీ మంత్రి లోకేష్ బాధ్యత తీసుకున్నారని ప్రశంసించారు. టీడీపీ నుంచి బాధ్యతాయుతమైన నాయకుడు ఉద్భవిస్తున్నాడంటూ ట్వీట్ చేశారు."మైలవరంలోని తారకరామనగర్ మండల పరిషత్ మోడల్ స్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో ఒక పొరపాటు జరిగింది. అది పాఠశాల తప్పిదమే అయినప్పటికీ, విద్యా మంత్రి నారా లోకేష్ క్షమాపణలు చెప్పారు. నిజమైన బాధ్యతను చూపిస్తున్నారు. ఇది శ్రద్ధ వహించే నాయకుడి లక్షణం. టీడీపీ నుంచి బాధ్యతాయుతమైన నాయకుడు ఉద్భవిస్తున్నాడు" అంటూ నాగబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## ఏపీ ప్రజలకు తీపి కబురు.. క్యూలో నిలబడే పనిలేదు, వాట్సాప్ నుంచే హాస్పిటల్ ఓపీ రిజిస్ట్రేషన్లు

ఏపీ ప్రభుత్వం పేదలకు మరో తీపి కబురు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ పౌర సహాయక సేవ వ్యవస్థ 'మన మిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా ఇక నుంచి ఆరోగ్య సేవలు కూడా పొందవచ్చు. ఈ నంబర్‌కు వాట్సప్‌లో 'ఝఱ' అని మెసేజ్ చేస్తే చాలు.. పొందాల్సిన ఆరోగ్య సేవల మెనూ డిస్‌ప్లే అవుతుంది. అందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్‌మెంట్ సేవలు (ఓఆర్ఎస్)ను ఎంచుకుంటే.. సంబంధిత జిల్లా, ఆసుపత్రి, విభాగం, తదితర ఆప్షన్లు కన్పిస్తాయి. ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబర్ నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది.ఆ తర్వాత మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈ-మెయిల్, అడ్రస్, పిన్ కోడ్, జిల్లా, రాష్ట్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ ప్రక్రియ తర్వాత టోకెన్ నంబర్ జనరేట్ అవుతుంది. చివరి నాలుగు నంబర్లు నమోదు చేస్తే.. హాస్పిటల్‌లో అపాయింట్‌మెంట్ బుక్ అవుతుంది. దాని ఆధారంగా కేటాయించిన సమయంలో హాస్పిటల్ వెళ్లి వైద్యసేవలు పొందొచ్చు. ఇప్పుడున్న పద్ధతిలో రోగి లేదా రోగి బంధువు ఆసుపత్రికి వెళ్లి ఓపీ టోకెన్ కోసం వరుసలో నిల్చోవాలి. డాక్టర్లను సంప్రదించాక మందుల కోసం మరోసారి




క్యూలైన్‌లో నిల్చోవాలి. పైగా వెళ్లిన రోజు ఆ స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటు, మందుల లభ్యతపై సరైన సమాచారం లేకపోతే హాస్పిటల్ వెళ్లినా, పని కావటం లేదు. ఈ విధానం ద్వారా ఆ సమస్యలకు చెక్ పడనుంది.మన మిత్ర వాట్సప్‌లో ఆరోగ్య కార్డు సేవలు అనే ఆప్షన్ ఎంచుకుంటే.. అందులో ఎన్టీఆర్ వైద్య సేవా ఆరోగ్య కార్డుకు సంబంధించిన సేవలు కనిపిస్తాయి. ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్‌డేషన్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు స్టేటస్ తెలుసుకోవచ్చు. అప్‌డేషన్ కోసం ఫిర్యాదు నమోదు చేసి, అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందిస్తున్న హాస్పిటల్స్, ఆరోగ్య సేవల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా భద్రపరిచే ప్రక్రియను తాజాగా చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది. 'నో యువర్ ఆభా' ఆప్షన్ ఎంచుకుని, మొబైల్, ఆధార్ నంబర్లు నమోదు చేయగానే ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదుచేసి లాగిన్ కాగానే.. రోగి పేరు, వయసు, ఆభా సంఖ్య, అడ్రస్ ప్రత్యక్షమవుతాయి. ఏ హాస్పిటల్ నుంచైనా, ఎక్కడి నుంచైనా ఆరోగ్య సేవలు పొందాలనుకునేవారు 14 అంకెల ఆభా సంఖ్యను పొందే వీలును కల్పించారు.

## జనసేన బలోపేతానికి కృషి

**విశాఖపట్నం, మార్చి15 :** జనసేన పార్టీ బలోపేతానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ నాగబాబు వ్యాఖ్యానించారు. (ఆదివారం) విశాఖపట్నం పర్యటనలో భాగంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో నాగబాబు పాల్గొని మాట్లాడారు. పార్టీ కుటుంబం లాంటిదని.. హై కమాండ్ ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పాలుపం చుకుంటానని తెలిపారు. జనసేన సభ్యత్వం



నమోదుకు అన్నివర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని వివరించారు. గతంలో కంటే సభ్యత్వం రెట్టింపు అయిందని నాగబాబు పేర్కొన్నారు.విశాఖపట్నంలోని మధురవాడలో 7వ వార్డు జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగబాబు, భీమిలి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగబాబు పిలుపునిచ్చారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. శిలాతోరణం వరకు క్యూలైన్



**తిరుమల :** వారంతపు సెలువు దినాల కారణంగా తిరుమల ( ) లో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు( ) నిండి శిలాతోరణం వరకు క్యూలైన్‌లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని 85,132 మంది భక్తులు దర్శించుకోగా 38,855 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీ ఆదాయం రూ. 3.62 కోట్లు వచ్చిందన్నారు.

## ఎస్ఐఆర్.. బీజేపీ తెచ్చిన పథకం కాదు: ఏపీ బీజేపీ చీఫ్

**విజయవాడ, మార్చి15:** ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అనేది ప్రతి ఏటా జరిగే నిరంతర ప్రక్రియ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ జరుగుతూ ఉంటుందన్నారు. ఆదివారం విజయవాడలో ఎస్ఐఆర్‌పై ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ అనేది బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన పథకం కాదని తెలిపారు. ఇది 2002 నుండి అమల్లో ఉందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇది జరిగిందని వివరించారు. ఈసారి ఆధునిక టెక్నాలజీ వినియోగించడం వల్ల ఓటర్ల జాబితాలో అనర్హుల తొలగింపు ప్రక్రియ పారదర్శకతతో జరుగుతోందని చెప్పారు.బిహార్ ఎన్నికల సమయం లో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిందని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు దీనిపై అనవసర రాద్ధాంతం చేశాయని చెప్పుకొచ్చారు. పార్లమెంటులో ఈ అంశంపై స్పష్టతనిస్తూ ప్రతిపక్షాల విమర్శలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తిప్పికొట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఐఆర్‌పై చర్చించామన్నారు. న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం



ముందు గత మూడు రోజులుగా ధర్నా జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తయిందని.. మరో 22 రాష్ట్రాల్లో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ మహత్తర కార్యక్రమం ప్రారంభం కాబోతుందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ సైతం చురుగ్గా పాల్గొనేలా.. ఈ యజ్ఞాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లేలా అందరూ కృషి చేయాలని ఏపీ బీజేపీ చీఫ్ పిలుపునిచ్చారు. వ్యవస్థలో అందరూ భాగస్వామ్యం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అధ్యక్షులు, జోనల్ ఇన్‌ఛార్జ్‌లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను కలిపి బీఎల్ఏ 1లను నియమించామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఒక ఎమ్మెల్యే అభ్యర్థి ఓటర్ల కోసం ఎంత కష్టపడతారో, అంతకంటే ఎక్కువగా ఈ 90 రోజులు పనిచేయాలని బీఎల్ఏ 1లకు ఆయన సూచించారు.మనమందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ఇప్పటికే నేషనల్ వర్క్‌షాప్ ఢిల్లీలో పూర్తయిందని తెలిపారు. విజయవాడ వేదికగా జరగనున్న స్టేట్ వర్క్‌షాప్‌లో శ్రీకాంత్ శర్మ ప్రెజెంటేషన్ ఇస్తారన్నారు. దేశవ్యాప్తంగా జరగబోయే ఈ ప్రక్రియలో మన భాగస్వామ్యం చాలా కీలకమనేది అందరూ గుర్తుంచుకోవాలని బీఎల్ఏలకు ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు.

## ఎప్‌సెట్ అనుకున్నంత ఈజీ కాదు ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదు

జేఈఈ మెయిన్‌కు సన్నద్ధమవుతున్నామని, అడ్వాన్స్‌డ్ రాయబోతున్నామని, ఎప్‌సెట్ (ఈఏపీసెట్)ది ఏముందిలే చాలా సులభమని ఎంతో మంది విద్యార్థులు భావిస్తుంటారని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శిక్షణా సంస్థలు సైతం అలాంటి భావననే నూరిపోస్తుంటాయని, అలా అనుకుంటే ర్యాంకులో వెనకబడిపోవడం ఖాయమని అన్నారు. ఈ సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకున్న బైపీసీ, ఎంపీసీ స్టూడెంట్స్ ఇక నుంచి ఎక్కువ మంది జేఈఈ మెయిన్‌తో పాటు ఎప్‌సెట్‌పై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్‌సెట్‌పై స్టూడెంట్స్?లో ఉన్న అభిప్రాయాల గురించి విజయ కుమార్ రెడ్డితో 'ఈటీవీ భారత్' మాట్లాడింది.100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హం : జేఈఈ మెయిన్‌కు సన్నద్ధం అయితే ఎప్‌సెట్‌కు ప్రిపేర్ అయినట్లే అని అనుకుంటారని, అందులో వాస్తవం మెయిన్‌కు, ఎప్‌సెట్‌కు20-25 శాతం మంది కనీస మార్కులు సాధించడం లేదు - ఇంజినీరింగ్ విభాగంలో సగం మార్కులు దాటేది 1 శాతం మందికే - ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయ కుమార్ రెడ్డు చాలా తేడా ఉందని విజయకుమార్‌రెడ్డి అన్నారు. మెయిన్‌లో 75 ప్రశ్నలే ఉంటాయని, ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలుంటాయని, సమయం మాత్రం ఒకటేనని గుర్తు చేశారు. జేఈఈ మెయిన్‌లో 100 శాతం మార్కులు వస్తుంటాయని, ఎప్‌సెట్‌లో మైనస్ మార్కులు లేకున్నా గత నాలుగు సంవత్సరాల్లో 100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హమని తెలిపారు.ఎప్‌సెట్‌లో టైంతో పోటీపడితే తప్ప అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించలేరని, 160కి 40 తెచ్చుకుంటే అర్హత సాధించినట్లు అని, అయినా 20 నుంచి 25 శాతం మంది పాస్ కావడం లేదని పేర్కొన్నారు. అంతేకాదు 50 శాతం మార్కులు (80) దాటిన వారు చాలా తక్కువ ముంది ఉంటున్నారని అన్నారు. గత సంవత్సరం ఇంజినీరింగ్‌లో 2.07 లక్షల మంది



పరీక్ష రాస్తే 2613 మంది (1.26 శాతం), అగ్రికల్చర్-ఫార్మసీలో 81 వేల మందిలో 2,726 మందికే(3.35 శాతం) 80 మార్కులు దాటాయని గుర్తు చేశారు.సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదు : 2022, 2023 సంవత్సరంలో ఇంజినీరింగ్ విభాగంలో ఉత్తీర్ణత శాతం వరుసగా 80.42, 80.34 శాతం ఉండగా 2024, 2025 సంవత్సరంలో అది 74.98, 73.26 శాతమే ఉందని, అంటే 7 శాతం తగ్గిందని ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. ఇంటర్ సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదని, ప్రశ్నలు స్వల్ప సంఖ్యలో పునరావృతమైనా విమర్శలు వస్తాయని అన్నారు. విభిన్న రకాల ప్రశ్నలను అన్వేషించాల్సి వస్తోందని, అందుకే స్టూడెంట్స్? మరింత సాధన చేయాల్సిన అవసరముందని సూచించారు. ఆప్ష న్లూ జంబ్లింగ్ చేశాం : పరీక్షకు సన్నద్ధం కానివారు మైనస్ మార ్కులు లేకపోవడం వల్ల ఏదో ఒక ఆప్షన్‌ను ఎంచుకుంటుంటారని తెలిపారు. ప్రశ్నలతో పాటు ఆప్షన్లూ జంబ్లింగ్ చేశామని, ఏ, బీ, సీ, డీల్లో ఏదో ఒకటి ఎంచుకుంటే 40 మార్కులు రావడం అన్న సంభావ్యత (ప్రాబబిలిటీ) చాలా తప్పని అన్నారు. ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదని హెచ్చరించారు.తప్పులు లేకుండా ఇస్తున్నాం : ప్రశ్నలు తప్పుగా ఇస్తే వాటికి టైం వెచ్చించిన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోతారని అన్నారు. ప్రశ్న తప్పు అయితే అందరికీ మార్కులు ఇవ్వాల్సి ఉంటుందని, అందువల్ల ప్రశ్నల నిధిలో నిక్షిప్తం చేసే ముందు 2, 3 మార్గాల ద్వారా పునః పరిశీలిస్తామని తెలిపారు. తాను కూడా వాటిని పూర్తిగా చదివిన తర్వాతే క్వశ్చన్ బ్యాంక్‌లో చేరుస్తామని, అందువల్లే తప్పులు లేకుండా ఇస్తున్నామని వివరించారు.మొదట దరఖాస్తు చేసుకున్న వారికే కోరుకున్న జోన్ : ఉదాహరణకు ఆదిలాబాద్‌లో 140 నుంచి 160 మందే పరీక్ష రాయడానికి వీలు అవుతుందని, అలా కాకుండా మొత్తం దరఖాస్తులు తీసుకున్న తర్వాత ఇస్తే గందరగోళం తలెత్తుతుందని అన్నారు. ఒకవేళ ఆదిలాబాద్‌లో రాస్తామని 3 వేల మంది తొలి ఆప్షన్ ఇచ్చుకుంటే, అందులో ఎవరికి కేటాయించాలి మేం ఆదిలాబాద్ అడిగితే వేరేది ఇచ్చారని మిగిలిన వారు ప్రశ్నిస్తారని చెప్పారు. అందువల్ల మొదట్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఆ ప్రాంతంలో పరీక్ష రాసే అవకాశమిస్తామని తెలిపారు.

## నెల్లూరు రూరల్ ప్రగతి పథం రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



**నెల్లూరు, మార్చి 15:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతోంది. రామకోటయ్య నగర్ లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకుంటూనే, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(మాట్లాడుతూ. .'రామకోటయ్య నగర్ ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి. నన్ను ఎమ్మెల్యే కంటే మీ కుటుంబ సభ్యుడిగా చూసుకుంటేనే నాకు సంతోషం. ఏ చిన్న సమస్య ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేయండి, వెంటనే స్పందిస్తా. ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని వెళ్దాం' అని అన్నారు.ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి() మాట్లాడుతూ..'కోటంరెడ్డి సోదరుల పనితీరు చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. వందల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. విద్యుత్ పనులను వారు చేపట్టిన వేగం అద్భుతం. వారి పనితనాన్ని చూసి మేం ఎంతో నేర్చుకోవాలి. ఒక్క ఓటుతో ఇద్దరు సమర్థవంతమైన నేతలు ప్రజలకు దొరికారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ, హార్టికల్చర్ శాఖలను పూర్తిగా మూతవేశారు. అప్పట్లో రాయలసీమ రైతు కష్టాలను అప్పటి మంత్రి కన్నబాబు.. జగన్ దృష్టికి తీసుకువెళ్తే, 'నన్ ఆఫ్ యువర్ బిజినెస్' అంటూ తిట్టి పంపాడు. రైతులకు అందాల్సిన సబ్సిడీలను జగన్ నిలిపివేస్తే, మా కూటమి ప్రభుత్వం మళ్లీ వాటిని పునరుద్ధరించింది. వైసీపీ నేతలు ఒక్క పని కూడా చేయకుండానే కోట్లాది రూపాయలను బిల్లులు డ్రా చేసుకున్నారు' అని అన్నారు.

# గ్రామ సేవకులకు ఘన సన్మానం

**– ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మల్కీజ్‌గూడంలో ప్రత్యేక కార్యక్రమం**




(హైదరాబాద్) మార్చ్ 15:-యాచారం మండలంలోని మల్కీజ్‌గూడం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేరంగుల శంకర్, ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందించారు. వార్డు సభ్యులు ఆలంపల్లి జీవన్, దేరంగుల అఖిల, దేరంగుల నారయ్య, కొలం శ్రీకాంత్ రెడ్డి, కే.వి. సువర్ణ (తనయుడు శ్రీకాంత్)తో పాటు పంచాయతీ కార్యదర్శి మమత పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ మరియు 9వ వార్డు సభ్యుడు కొలం శ్రీకాంత్ రెడ్డి తమ వంతు సహాయంగా 10 మంది సిబ్బందికి సబ్బులు, నూనె డబ్బాలు, టవల్స్ వంటి అవసరమైన సామగ్రిని స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా దాతలైన వరికుప్పల సుధాకర్, కొలం శ్రీకాంత్ రెడ్డికి మల్కీజ్‌గూడం గ్రామపంచాయతీ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరికుప్పల యాదయ్య, వి.జి. రాజశేఖర్, వి. మహేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్ ప్రారంభం, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





(హైదరాబాద్) మార్చ్ 15:-ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆదివారం సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో ఆగస్త్యా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో కూడా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ రెండు కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రతకు అంకితమైన సేవలకు గౌరవం

**– మేడిపల్లి నక్కర్తలో పంచాయతీ సిబ్బందికి సన్మానం**
**పరిశుభ్రమైన గ్రామం లక్ష్యంగా... పారిశుద్ధ్య కిట్ల**
**– పంపిణీతో సిబ్బందికి ప్రోత్సాహం**
**– సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో**




(హైదరాబాద్) మార్చ్ 15:- మేడిపల్లి నక్కర్త గ్రామంలో గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బందికి కృతజ్ఞతగా "గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం, పారిశుద్ధ్య కిట్ల పంపిణీ" కార్యక్రమాన్ని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. సిబ్బంది మరింత ఉత్సాహంగా పనిచేయేందుకు పారిశుద్ధ్య కిట్లను అందజేసి వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి మోటే శ్రీశైలం, వార్డు సభ్యులు అడాల శ్రీకాంత్, ముచ్చర్ల మాధవి, నల్లోళ్ల మమత, ఎరుకలి జ్యోతి, బూరే కలమ్మ, కలకొండ పద్మతో పాటు గ్రామస్తులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి పరిశుభ్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు మరింత కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# జనగణన-2027లో భాగంగా ఇండ్ల గణనకు సన్నాహాలు

**– అధికారులకు మూడు రోజుల శిక్షణ ప్రారంభం**






(హైదరాబాద్) మార్చ్ 15:-రంగారెడ్డి జిల్లా: జనగణన--2027 ప్రక్రియలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు.

జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో చార్జ్ అధికారులు (తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు) అదనపు చార్జ్ అధికారులు (ఎంపీడీవోలు, మేనేజర్లు) కోసం నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనగణనలో భాగంగా 2026లో మొదటి దశగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి అవసరమైన సమాచారాన్ని సేకరించి డిజిటల్ విధానంలో నమోదు చేసి ఇండ్ల జాబితాను సిద్ధం చేస్తారని వివరించారు. గణన కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. మండలాల పరిధిలో తహసీల్దార్లు చార్జ్ అధికారులుగా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అదనపు చార్జ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అలాగే మున్సిపల్ పరిధిలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చార్జ్ అధికారులుగా, మేనేజర్లు అదనపు చార్జ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తారని చెప్పారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకోవాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా గ్రహించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జాబితా రూపొందించాలని అధికారులకు సూచించారు. మార్చి 15, 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సీపీఓ సౌమ్య, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నాణ్యమైన 3 ఫేజ్ విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**





(హైదరాబాద్) మార్చ్ 15:-రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో విద్యుత్ పోల్ కోసం కూడా సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గ్రామాల్లో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారంపై ఎప్పుడూ దృష్టి పెట్టే నాయకుడని మంత్రి ప్రశంసించారు. నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన మూడు ఫేజ్ విద్యుత్ అందించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. స్వపక్షంలో ఉన్నప్పటికీ అసెంబ్లీలో ప్రజల సమస్యలపై గట్టిగా మాట్లాడే నాయకుడు అనిరుధ్ రెడ్డి అని కొనియాడారు.

గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలని మంత్రి సూచించారు. ఒక్కో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి రూ.3 కోట్ల 5 లక్షల వ్యయంతో ఈ నియోజకవర్గంలో గత రెండేళ్లలోనే 21 సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా మరుగుదొడ్లు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ వెంటనే టాయిలెట్ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం కానుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు కావడం అభివృద్ధికి నిదర్శనమన్నారు.

అభివృద్ధి ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరాయంగా కొనసాగాలని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల వరకు రాజకీయాలు, ఎన్నికల తర్వాత ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ప్రజాప్రతినిధి పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, బోయినపల్లి సర్పంచ్ శశికళతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా విద్యార్థులకు శుభాకాంక్షలు

**– గిరిజన రాష్ట్ర సహాయ కార్యదర్శి శీను నాయక్**




చిలకలూరిపేట :పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యార్థినీ ,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సరావుపేట సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ పది పరీక్షలు అనేవి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన మలుపు, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని, తాము చదువుకున్న పాఠశాలకు, పుట్టిన గడ్డకు, ముఖ్యంగా కన్న తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి, జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి పల్నాడు జిల్లా ఖ్యాతిని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా విద్యతోనే అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని, ఉన్నత చదువుల ద్వారానే సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందవచ్చునే సూక్తితో ముందుకి వెళ్లవలసిన అవసరం ఉందన్నారు. గిరిజన గురుకులాల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు సైన్స్ మెటీరియల్స్ అందజేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశం గర్వించే స్థాయికి ఎదగాలని, రాష్ట్ర దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, విజయాల వైపు అడుగులు వేస్తూ సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా, ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ పట్టుదలతో పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్, యువజన సమాఖ్య నాయకులు బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

# బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ కూలి ముగ్గురు మృతి

భూపాలపల్లి: జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ వైర్ తెగి ముగ్గురు కూలీలు మృతి చెందారు. ఈ ప్రమాదలో మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామానికి చెందిన సుకినే దేవారావు(48), బండారి అభిలాష్(16)తో పాటు.. పిడిసిల్ల గ్రామానికి చెందిన పైడయ్య (53) స్పాట్ లోనే మృతి చెందారు. సుకినే మోహన్ రావు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు.
ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు.






## ఆర్సీబీ అమ్మకంపై హాట్ టాపిక్.. 2 బిలియన్ డాలర్లకు భారీ డీల్, రేసులో కొత్త కంపెనీ!

ఐపీఎల్‌లో అత్యంత విలువైన ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు ప్రక్రియలో కొత్త అంతర్జాతీయ పెట్టుబడి దిగ్గజం రంగంలోకి దిగింది. స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థ ఇప్పుడు ఆర్సీబీ కొనుగోలు రేసులో ముందుకొచ్చింది. వివరాల ప్రకారం ఈక్విటీ గ్రూప్ సుమారు 2 నుంచి 2.1 బిలియన్ డాలర్ల విలువతో బైండింగ్ బిడ్ ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ ఆఫర్ నిజంగా సమర్పిస్తే, ఇప్పటికే అవ్రామ్ గ్లేజర్‌కు చెందిన లాన్సర్ క్యాపిటల్ ఇచ్చిన సుమారు 1.8 బిలియన్ డాలర్ల నాన్-బైండింగ్ బిడ్‌ను సులభంగా అధిగమించే అవకాశం ఉంది.ఆర్సీబీ ఫ్రాంచైజీ ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఇది ప్రపంచ ప్రముఖ మద్యం సంస్థ డయాగోకు చెందిన భారతీయ విభాగం. 2025 నవంబర్‌లో యునైటెడ్ స్పిరిట్స్ తన నాన్-కోర్ పెట్టుబడులపై వ్యూహాత్మక సమీక్ష చేపట్టింది. ఆ ప్రక్రియలో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోని వాటాను విక్రయించాలని నిర్ణయించింది.ఆర్సీఎస్పీఎల్ సంస్థకు ఐపీఎల్‌లో ఆడే ఆర్సీబీ పురుషుల జట్టుతో పాటు మహిళల ప్రీమియర్ లీగ్ జట్టు కూడా ఉంది. ప్రాథమిక దశలో వచ్చిన నాన్-బైండింగ్ ఆఫర్ల తర్వాత సుమారు 9 నుంచి 10 మంది పెట్టుబడిదారులు తదుపరి దశకు ఎంపికయ్యారని సమాచారం. ఈ జాబితాలో భారతీయ పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. వారిలో అదార్ పూన్‌వాలా, రంజన్ పై వంటి ప్రముఖులు ఉన్నట్లు తెలుస్తోంది.బైండింగ్ బిడ్స్ సమర్పించేందుకు మార్చి 16 చివరి తేదీగా నిర్ణయించారు. మొత్తం అమ్మక ప్రక్రియను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఆర్సీబీ ప్రపంచ ఫ్రాంచైజీ క్రీడల్లో అత్యంత విలువైన జట్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది. ఈ పెట్టుబడిదారుల ఆసక్తి ఐపీఎల్ వ్యాపార విలువ ఎంత పెరిగిందో స్పష్టం చేస్తోంది. ఇప్పుడు ఫ్రాంచైజీలు కేవలం క్రికెట్ జట్లు మాత్రమే కాకుండా భారీ మీడియా, బ్రాండ్ వ్యాపార విలువ కలిగిన ఆస్తులుగా మారాయి.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా కొత్త సీజన్‌లో అడుగుపెడుతోంది. జట్టుకు భారీ అభిమాన వర్గం ఉండటంతో పాటు విరాట్ కోహ్లితో ఉన్న దీర్ఘకాల అనుబంధం కూడా ఈ ఫ్రాంచైజీ విలువను మరింత పెంచుతోంది. ఈ కారణాల వల్లే ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఆర్సీబీపై పడింది. వచ్చే కొన్ని రోజుల్లో సమర్పించే బైండింగ్ బిడ్స్ ఈ భారీ డీల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# ఎల్‌పీజీ గ్యాస్ గురించి 3 రోజుల్లో ప్రభుత్వం తీసుకున్న 10 సాహసోపేతమైన నిర్ణయాలు ఇవే!




మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశమంతటా ఉంది. గత రెండు రోజులుగా ఒకే గ్యాస్ సిలిండర్ కోసం జరుగుతున్న మహాభారతాన్ని దేశం మొత్తం చూస్తోంది. హోటళ్ళు, రెస్టారెంట్లు, టీ, వడ పావ్, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసే చిన్న వ్యాపారులు, రెస్టారెంట్ యజమానులు స్తంభించిపోయారు. గ్యాస్ లేకపోవడంతో చాలా మంది తమ వ్యాపారాలను మూసివేశారు. దీనివల్ల కార్మికులలో నిరుద్యోగ సమస్య ఏర్పడింది. ఇంతలో సామాన్యుల రోజువారీ కష్టాలు మరోసారి పెరిగాయి. సిలిండర్లు బుక్ చేసుకోవడానికి వారు పనిని వదిలి ఏజెన్సీల వెలుపల పొడవైన క్యూలలో నిలబడవలసి వచ్చింది. చాలా మంది తమ ఆకలి, దాహాన్ని మరచిపోయి తమ కుటుంబాలను పోషించుకోవడానికి కష్టపడుతున్నారు. ఇంతలో బ్లాక్ మార్కెటర్లు, మోసగాళ్ళు ఈ ఆడంబరాన్ని వదిలేశారు. కానీ ఈ రకమైన కార్యకలాపాలను అరికట్టడానికి, సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి మోడీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంది. భారతదేశంలో సంక్షోభం ఎందుకు పెరిగింది?భారతదేశం తన శక్తి కోసం విదేశీ వనరులపై ఆధారపడి ఉంది. భారతదేశం సౌదీ అరేబియా, ఇరాక్, ఖతార్, యుఎఇ నుండి రోజుకు 2.5-2.7 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేస్తుంది. భారతదేశ గ్యా+లో 55%, 30% కూడా ఈ దేశాల నుండే వస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం హార్ముజ్ జలసంధి ద్వారా షిప్పింగ్‌ను నిలిపివేసింది. ఇది గ్యా+, ఇంధన సరఫరాను ప్రభావితం చేసింది. దీని వలన ధరలు భారీగా పెరిగాయి. మార్కెట్లో గ్యాస్ కొరత ఉంది.దేశవ్యాప్తంగా ఉన్న శుద్ధి కర్మాగారాలను ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. ప్రైవేట్, ప్రభుత్వ చమురు ఉత్పత్తి సంస్థలు దేశీయ గ్యా+ ఉత్పత్తిని పెంచాలని కోరారు. ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. సరఫరా త్వరలోబ్లాక్ మార్కెట్‌ను నిరోధించడానికి, బ్రోకర్లపై కఠినంగా వ్యవహరించడానికి దేశవ్యాప్తంగా ఎస్మా అమలు చేసింది కేంద్రం. ఒక కఠిన చర్య పునరుద్ధరించనున్నారు.నిల్వలను అరికట్ట డానికి, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, బుకింగ్ గడువును పెంచారు. గ్యాస్ బుకింగ్‌ల మధ్య విరామం 21 రోజుల నుండి 25 రోజులకు పెంచింది కేంద్రం. అందుకే ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు గ్యాస్ బుక్ చేసుకోలేరు. అవసరమైన వారికి గ్యాస్ లభిస్తుంది.

# రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా వాడొద్దు

ఐదు సార్లు టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ఐపీఎల్ 2026లో ఫేవరెట్ టీమ్‌గా బరిలోకి దిగబోతోంది. బ్యాటింగ్, బౌలింగ్, ఆల్‌రౌండర్లతో టైటిల్ దిశగా ఎంట్రీ ఇవ్వనుంది. అయితే ఈ సీజన్‌లో సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించొద్దంటూ టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు.గత రెండు ఐపీఎల్ సీజన్లలో రోహిత్ ఎక్కువగా బ్యాటింగ్ కోసం మాత్రమే మైదానంలోకి వచ్చాడు. ఫీల్డింగ్ సమయంలో ఎక్కువగా డగౌట్‌లో కూర్చున్న సందర్భాలు కనిపించాయి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయని హర్భజన్ అభిప్రాయపడ్డాడు. గత ఏడాది నుంచి రోహిత్ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాడు. బరువు తగ్గి ప్రస్తుతం తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత అతని భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు వచ్చాయి. ముఖ్యంగా అతను ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ వరకు ఆడగలడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ విమర్శలకు రోహిత్ తన ప్రదర్శనతోనే సమాధానం ఇచ్చాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలతో జరిగిన వన్డే సిరీస్‌లలో అద్భుతంగా పరుగులు సాధించి విమర్శకుల నోర్లు మూయించాడు. ఈ నేపథ్యంలో రాబోయే ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ ఎలా ఆడతాడన్నదిపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.హర్భజన్ మాట్లాడుతూ "గత రెండు సీజన్లలో రోహిత్ శర్మ ను కేవలం బ్యాటింగ్ కోసం మాత్రమే ఉపయోగించారు. కానీ అతను జట్టుకు ఇచ్చిన నాయకత్వం దృష్ట్యా అతను మైదానంలో ఉండాలి. కఠిన పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవాల్సినప్పుడు కెప్టెన్‌కు మద్దతు అవసరం ఉంటుంది. ఆ సమయంలో హార్దిక్ పాండ్యాకు రోహిత్ శర్మ సలహాలు ఎంతో ఉపయోగపడతాయి" అని జియో హాట్‌స్టార్‌లో వ్యాఖ్యానించాడు.ఇదే అభిప్రాయాన్ని మాజీ భారత ఓపెనర్ ఆకాశ్ చోప్రా కూడా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం రోహిత్ తన కెరీర్‌లో అత్యుత్తమ ఫిట్‌నెస్‌లో ఉన్నాడని, అతన్ని పూర్తిస్థాయి మ్యాచ్‌లో ఉపయోగించుకోవాలని సూచించాడు. "ఒక ఆటగాడు ఫిట్‌గా ఉంటే అతను మొత్తం మ్యాచ్ ఆడాలి. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓపెనర్‌గా ఉండే ఆటగాడు డగౌట్‌లో 20 ఓవర్లు కూర్చోవడం సరైంది కాదు" అని చోప్రా పేర్కొన్నాడు.ఇక ఐపీఎల్




2026 సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 29న మూడు సార్లు ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌జట్టుతోఆడనుంది.

# ఈ పని చేస్తేనే మీ అకౌంట్లోకి డబ్బులు తప్పనిసరి చేసిన కేంద్రం




దేశంలోని ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఊరట కలిగించేలా ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈపీఎఫ్‌వో సేవలన్నీ ఆటోమేషన్ పద్ధతిలో జరగనున్నాయి. మాన్యువల్ జోక్యం ఇక తగ్గనుంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మాన్యువల్ విధానాన్ని ఇక స్వస్తి పలకాలను, ఆటోమేషన్ పద్ధతిలో పీఎఫ్ సేవలు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం పీఎఫ్ ఖాతాదా రులందరూ తప్పనిసరిగా కేవైసీ సమర్పించాలని సూచించింది. కేవైసీ సమర్పించిన చందాదారులకు సేవలు ఆటోమేటిక్‌గా కొత్త పద్ధతిలోకే మారిపోతాయి. ఈ మేరకు అందరూ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని ఈపీఎఫ్‌వో ఆదేశించింది. ఆటోమేషన్ పద్ధతి అమలుకు సన్నద్ధం కావాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని యంత్రాగాన్ని ఈపీఎఫ్‌వో ఆదేశించింది.క్లెయిమ్ ఆటో సెటిల్మెంట్ఇప్పటివరకు ఈపీఎఫ్‌వో క్లెయిమ్స్ మాన్యువల్ విధానంలో జరిగేవి. ఖాతాదారుడు ఈపీఎఫ్‌వో పోర్టల్ లేదా ఉమాంగ్ యాప్‌కి వెళ్లి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకోని అవసరమైన ఆధారాలు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం అధికారులు వివరాలు పరిశీలించిన సరిగ్గా ఉంటే క్లెయిమ్ ప్రాసెస్ చేసేవారు. అధికారుల పరిశీలనకు చాలా టైమ్ పట్టేది. ఇక మధ్యలో సెలవు దినాలు వస్తే అధికారులు అందుబాటులో ఉండరు గనుక క్లెయిమ్ ప్రాసెస్ ఆలస్యమయ్యేది. దీని వల్ల ఖాతాదారులకు ఆలస్యంగా నగదు అందేవి. ప్రస్తుతం ఉన్న మాన్యువల్ పేపర్ ప్రాసెస్, అధికారుల ఆమోదం లాంటివి ఇక నుంచి అవసరం లేదు. ఇక నుంచి అధికారుల పరిశీలన అవసరం లేకుండా ఆటోమేటిక్‌గా క్లెయిమ్ ప్రాసెస్ జరిగే వ్యవస్థను ఈపీఎఫ్‌వో అభివృద్ధి చేస్తోంది. ఇది జరిగితే క్లెయిమ్ వేగవంతంగా పరిష్కారం అవుతాయి.ఆధార్, బ్యాంక్ కేవైసీ తప్పనిసరి అయితే వినియోగదారులు వేగంగా ఆటోమేషన్ పద్ధతిలో క్లెయిమ్స్ పొందాలన్నా లేదా ఇతర పీఎఫ్ సేవలు వినియోగించుకోవాలన్నా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి. ఇందుకోసం బ్యాంక్, ఆధార్ కేవైసీ ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో పూర్తి చేయాల్సి ఉంటుంది. ఖాతాదారులందూ ఈ పనిని వెంటనే పూర్తి చేయాలని సూచించింది. ఇది పూర్తి చేసినవారికి సిస్టమ్‌నే క్లెయిమ్‌ను ప్రాసెస్ చేస్తోంది. అలాగే ఈమెయిల్స్, ఎస్ఎంఎస్ వంటి అప్డేట్స్ అందుతాయి. అటు ఇనాపరేటివ్ ఖాతాలకు చెక్ పెట్టాలని ఈపీఎఫ్‌వో భావిస్తోంది. అందులో భాగంగా రూ.వెయ్యి కంటే తక్కువ నగదు కలిగిన ఇన్‌ఆపరేటివ్ ఖాతాలకు ఆటోమేటిక్‌గా క్లెయిమ్ చేయనుంది. వారి ఖాతాల్లో వీటిని జమ చేయనుంది. త్వరలో ఇవి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు.

# జింబాబ్వే బౌలర్ ముజరబానీపై పీసీబీ లీగల్ చర్యలు




జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీపై పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ చర్యలకు సిద్ధమవుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చేరడమే దీనికి కారణంగా పేర్కొంది. ముజరబానీ ముందుగా ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. గాయపడిన షమార్ జోసఫ్ స్థానంలో అతన్ని రీప్లేస్‌మెంట్‌గా ఎంపిక చేశారు.పాకిస్తాన్ సూపర్ లీగ్ మార్చి 26 నుంచి మే 3 వరకు జరగనుంది. అయితే ఆ టోర్నీకి ముందు ముజరబానీ ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకుని ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని రీప్లేస్‌మెంట్ ఆటగాడిగా ఎంపిక చేసింది. ముందుగా ఆ జట్టులో ఉన్న ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను బీసీసీఐ సూచనల మేరకు విడుదల చేసిన తర్వాత ముజరబానీని తీసుకున్నారు.ఈ నిర్ణయం పీసీబీని తీవ్రంగా ఆగ్రహానికి గురిచేసింది. ఇప్పటికే కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించడం వల్ల అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పీసీబీ సిద్ధమవుతోంది. ఇలాంటి సంఘటన వరుసగా రెండో ఏడాది చోటు చేసుకోవడం గమనార్హం. గత సీజన్‌లో కూడా ఒక ఆటగాడు పీఎస్ఎల్ ఒప్పందాన్ని రద్దు చేసి ఐపీఎల్‌లో చేరాడు.దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ కార్బిన్ బాష్‌ను అప్పట్లో పెషావర్ జట్టు డైమండ్ పిక్‌గా ఎంపిక చేసింది. అయితే తర్వాత అతను ముంబై ఇండియన్స్ జట్టులో ఆఫర్ రావడంతో పీఎస్ఎల్ డీల్ బ్రేక్ చేసి ఐపీఎల్‌కు వచ్చాడు. దీంతో అతను పీఎస్ఎల్ నుంచి తప్పుకున్నందుకు ఒక సీజన్ నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. ఈ చర్య ద్వారా పీసీబీ ఒప్పంద ఉల్లంఘనపై కఠిన వైఖరిని చూపించింది.ఇక ముజరబానీ విషయానికి వస్తే, ఇటీవల జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌లో అతను అద్భుత ప్రదర్శన చేశాడు. జింబాబ్వే జట్టు సూపర్ 8 దశకు చేరుకోవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో ముజరబానీ ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసి అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా నిలిచాడు. ముఖ్యంగా ఆస్ట్రేలియాపై జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసి జట్టుకువిజయంఅందించాడు.ఈ సంఘటన అంతర్జాతీయ క్రికెట్ బోర్డులుప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టీ20 లీగ్‌ల మధ్య పెరుగుతున్న పోటీని కూడా స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం వివిధ దేశాల్లో జరిగే లీగ్‌ల షెడ్యూల్స్‌తో పారితోషికం ఉన్న లీగ్‌లను ఎంచుకునే పరిస్థితి ఏర్పడుతోంది.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు




ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు. 9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## కాంపముంచిన లిప్ లాక్ సీన్స్.. దెబ్బకు స్టార్ హీరోయిన్ ఆశలు గల్లంతు.



మృణాల్ ఠాకూర్

సినీ రంగుల ప్రపంచంలో హీరోయిన్లు ఎదుర్కొనే కష్టాల గురించి చెప్పక్కర్లేదు. కెరీర్ మొదట్లో అవకాశాల ప్రయత్నంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదురవుతుంటాయి. అలాగే ఎంతో శ్రమించినా.. వరుస సినిమాలతో అలరించినప్పటికీ ఆశించిన స్థాయిలో బ్రేక్ మాత్రం రాదు. అలాగే కెరీర్ మొదట్లో చేసిన పాత్రలు తమ కెరీర్ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంటాయి. నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ సాధారణ అమ్మాయి. బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషిస్తూ వెండితెరపై సందడి చేసింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.అయితే తన కెరీర్ మొదట్లో ఓ హీరోతో లిప్ లాక్ సీన్స్ చేయడంతో తన తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. దీంతో తానూ చేయబోయే ప్రాజెక్టులలో అలాంటి సీన్స్ చేయకూడదని తన పేరెంట్స్ కండీషన్ పెట్టారని.. తాను అందుకెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ. లిప్ లాక్ సీన్స్, రొమాంటిక్ సన్నివేశాలలో నటించనని చెప్పడంతో ఎన్నో అవకాశాలు కోల్పోయానని అన్నారు. చాలా ఆఫర్స్ కోల్పోవడంతో.. చివరకు తన తల్లిదండ్రులను ఒప్పించానని.. ఆ తర్వాత సినిమాల్లో లిప్ లాక్, రొమాంటిక్ సీన్స్ చేశానని చెప్పుకొచ్చింది ఈ ముద్దుగుమ్మ.ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మృణాల్ ఠాకూర్. హిందీలో కుంకుమ భాగ్య సీరియల్ ద్వారా ఫేమస్ అయిన ఆమె..ఆ తర్వాత హిందీలో కథానాయికగా మారింది. లవ్ సోనియా సినిమాతో నటిగా మారిన ఆమె.. తర్వాత ధమాకా,

## యూట్యూబ్‌లో దూసుకుపోతున్న దీవానా టీజర్.. చిన్న సినిమాకు ఊహించని రెస్పాన్స్..




తెలుగు సినీరంగంలో తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో వస్తున్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తున్న సంగతి తెలిసిందే. ఎలాంటి అంచనాలు, హడావిడి లేకుండా తెరకెక్కించిన పలు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగుతున్న సినిమా పేరు దీవానా. శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రలలో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయగా యూట్యూబ్ లో దూసుకుపోతుంది. విడుదలైన కొన్ని గంటల్లోనే ఊహించని రెస్పాన్స్ వచ్చింది. అమ్మాయిలు ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు .. నా దృష్టిలో ఆ అమ్మాయి మాత్రమే అందంగా ఉంటుంది అని వచ్చే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ టీజర్ ఇప్పుడు యూత్ ను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాతో హర్షిత్ రెడ్డి, స్నేహ మణిమేగలై వెండితెరపై తమ టాలెంట్ నిరూపించుకోనున్నారు. సినిమాలో హర్షిత్ రెడ్డి లుక్స్, యాక్టింగ్ చూస్తేంటే నటుడిగా తనదైన ముద్ర వేయడం ఖాయమని తెలుస్తోంది. తక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్ ఇప్పుడు మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి ఈశ్వర్ చంద్ సంగీతం అందించారు. ఈ సినిమాకు గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేయాలని భావిస్తుంది.ఈ సినిమాను నిజమైన లోకేషన్లలో షూటింగ్ చేయడం.. అలాగే హీరో నుంచి సినిమాలో ప్రతి పదం పక్కా తెలంగాణ భాష కావడంతో జనాలకు తొందరగానే రీచ్ అయ్యేలా కనిపిస్తుంది. పల్లెటూరిలో ఉండే ప్రేమ.. వ్యత్యాసాన్ని ఈ సినిమా ద్వారా మరోసారి చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా టీజర్ దూసుకుపోతుంది.

## అల్లు సినిమాస్ లోపల ఎలా ఉందో చూశారా




ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా థియేటర్ వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రా-లగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్‌మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ 'అల్లు సినిమాస్' అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు. అల్లు సినిమాస్ ప్రారంభోత్సవ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ .. 'రెండేళ్లు కష్టపడి 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. 'అల్లు సినిమాస్'ను నిర్మించడానికి మూడు కారణాలున్నాయి. యూవీ వంశీ సూళ్లూరుపేటలో లగ్జరీ థియేటర్‌ను కట్టారు. ఆ థియేటర్లో సినిమాని చూడటానికి పక్క ఊర్ల నుంచి కూడా జనాలు వస్తున్నారు. అది చూసి నాకు కూడా ఓ లగ్జరీ థియేటర్ కట్టాలని అనిపించింది. మిషన్ ఇంపాజిబుల్ 6 కోసం ఓ పెద్ద పారిశ్రామికవేత్త ఐమ్యాక్స్ లార్జ్ స్క్రీన్‌లో టికెట్లు కావాలని, పిల్లలు గోల చేస్తున్నారని, కచ్చితంగా టికెట్లు కావాలని అడిగారు. ఆ టికెట్లు నేను ఆయనకు ఇవ్వడంతో చాలా సంతోషించారు. అంటే పిల్లలు కేవలం సినిమాని చూడకుండా, దాన్ని ఎక్స్‌పీరియెన్స్ చేయాలని అనుకుంటున్నారు. ఆ ఎక్స్‌పీరియెన్స్ కోసం ఎంతైనా ఖర్చు పెట్టేందుకు ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. అప్పుడు నాకు కొన్ని ఐడియాలు వచ్చాయి. లార్జ్ ఫార్మాట్, కొత్త ఎక్స్‌పీరియెన్స్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు. అలా మా 'అల్లు సినిమాస్' మొదలైంది. సింగిల్ స్క్రీన్లలో వస్తున్న ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు జనాలకు సరిపోవడం లేదు. అందుకే ఎక్కువగా మల్టీ ప్లెక్స్‌లకు వస్తున్నారు. సినిమా కంటే.. సినిమాని ఎక్స్‌పీరియెన్స్ చేసేందుకు జనాలు ఎక్కువగా టే ఎక్కువ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని 'అల్లు సినిమాస్'ను నిర్మించాం. డాల్బీలో సినిమా చాలా కొత్తగా కనిపిస్తుంది, వినిపిస్తుంది. డాల్బీలోకి మారిన సినిమా విజువల్ పరంగా, సౌండ్ పరంగా అద్భుతంగా ఉంటుంది. 2024లో మేం డాల్బీని సంప్రాదించాం. డాల్బీ సినిమాస్ ఇండియా ప్రతినిథి రాజ్ మాకు ఎంతో సహకరించారు. అమెరికా, జర్మనీ, ఇండియన్ టీం ఇలా అందరం కలిసి ఓ డెబ్బై సార్లు జూమ్ కాల్స్‌లో కలిసి ఉంటాం. ఈ స్క్రీన్‌లో 78 స్పీకర్లు, 165 సౌండ్ ఔట్ లెట్లను బయటకు కనిపించకుండా అమర్చారు. జర్మనీ టీం ఈ స్క్రీన్‌ను చూసి ఆశ్చర్యపోయారు. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్‌పీరియెన్స్ గురించి మీడియానే జనాల్లోకి తీసుకెళ్లాల'ని అన్నారు.

## చేసింది నాలుగు సినిమాలు అన్నీ అట్టర్ ప్లాప్



నటిగా తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఎన్నో కలలతో సినీరంగంలోకి అడుగుపెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. అయితే కొందరు ఒక్క సినిమాతోనే సెన్సేషన్ కాగా.. మరికొందరు మాత్రం అనుహ్యంగా కనిపించకుండా పోయారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. తర్వాత పత్తా లేకుండా పోయింది.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగులో ఆమె క్రేజీ హీరోయిన్. తక్కువ సమయంలోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. తెలుగులో దాదాపు 4 సినిమాల్లో నటించింది. కానీ ఆ చిత్రాలన్ని అట్టర్ ఫ్ల?ప్ అయ్యాయి. దీంతో కనిపించకుండా పోయింది.ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆమె మరెవరో కాదు.. దిగంగన సూర్య వంశీ. బాలీవుడ్ బుల్లితెరపై పలు సీరియల్స్ చేసింది. చైల్డ్ ఆర్టిస్టుగా అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత కథానాయికగా అలరించింది. హిప్పీ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. కానీ ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది.ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి. ఆ తర్వాత తెలుగులో గోపీచంద్ నటించిన సీటీమార్ సినిమాలో నటించింది. ముఖ్యంగా ఈ సినిమాలో తమన్నానే డామినేట్ చేసింది. అలాగే ఆది సాయి కుమార్ క్రేజీ ఫెలో మూవీలో ఈ ముద్దుగుమ్మ నటిగా కనిపించింది. కానీ తెలుగులో ఈ అమ్మడు నటించిన సినిమాలు అట్టర్ ప్లాప్ అయ్యాయి.

## వీకెండ్ స్పెషల్.. ఓటీటీల్లోకి వచ్చేసిన కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లివే



ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల థియేటర్లు ప్రేక్షకులు లేక బోసిపోతున్నాయి. పెద్ద సినిమాలు రిలీజ్ కాకపోవడం, చిన్న సినిమాలు వచ్చినా ఆకట్టుకోకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతోంది. అయితే వచ్చే వారం విడుదలవుతోన్న పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ పైనే భారీ అంచనాలు ఉన్నాయి. దీంతో ఈ శుక్ర వారం (మార్చి13) థియేటర్లలో ఎలాంటి సినిమాలు రిలీజవ్వలేదు. అయితే ఓటీటీలో మాత్రం ఆకట్టుకునే సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వచ్చేశాయి. రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విశ్వక్ సేన్ ఫంకీ, సంతోష్ శోభన్ కపుల్ ఫ్రెండ్లీ సినిమాలు ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తున్నాయి. అలాగే వివిధ భాషలకు చెందిన డబ్బింగ్ సినిమాలు, సిరీస్ లు కూడా ఓటీటీలో అలరిస్తున్నాయి. మరి ఈ వీకెండ్ లో ఏయే ఓటీటీలో ఏయే సినిమా, వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుందో తెలుసుకుందాం రండి.

## నువ్వుంటే నా జతగా సీరియల్ ఆగిపోవడానికి కారణం ఆమెనే.



సాధారణంగా బుల్లితెరపై తెలుగు అమ్మాయిలు, అబ్బాయిలు హీరోహీరోయిన్లుగా కనిపించడం చాలా అరుదు. ఇప్పుడు తమిళం, కన్నడ సెలబ్రెటీలు మాత్రమే తెలుగులో అత్యధికంగా సీరియల్స్ చేస్తున్నారు. అలాంటి వారి పోటీని తట్టుకుని తనకంటూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు అర్జున్ కళ్యాణ్. చాలా సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఉన్నాడు. ఇటీవల నువ్వుంటే నా జతగా సీరియల్ ద్వారా మరోసారి ప్రేక్షకులను అలరించారు. అయితే మంచి టీఆర్పీ రేటింగ్ ఉన్న సమయంలోనే ఈ సీరియల్ ను ఆపేశారు మేకర్స్. ఇందుకు గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు అర్జున్ కళ్యాణ్. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం, ముఖ్యంగా నువ్వుంటే నా జతగా సీరియల్ లోకి ప్రవేశించడానికి గల కారణాలు, దాని అనుభవాలు, సీరియల్ అకస్మాత్తుగా ముగియడానికి దారితీసిన పరిస్థితుల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తాను మొదట సినిమాలపైనే పూర్తి దృష్టి సారించానని, ఆ క్రమంలో ఆరు, ఏడు టాప్ సీరియల్ ఆఫర్లను తిరస్కరించానని తెలిపారు. తన సినిమా కుషి సరైన రీతిలో విడుదల కాకపోవడం, ప్రమోషన్లు చేసినా ఆదరణ దక్కకపోవడంతో నిరాశ చెందానని చెప్పారు.